# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 19, ఆగస్టు 2023 | 16 పేజీలు


## కాంగ్రెస్, బీఆర్ఎస్ కాస్ట్లీ పార్టీలు

16వ పేజీలో...



## సిఎం కేసీఆర్ నాయకత్వంలో
# అన్ని వర్గాలకు న్యాయం

2 లో..



- గౌడన్నలకు సేఫ్టీ మోకులు అందజేస్తాం
- జిల్లా కేంద్రంలో నీరా కేఫ్ ఏర్పాటు చేస్తాం
- వచ్చే నెలలో మల్కపేట రిజర్వాయర్‌ను ప్రారంభించనున్న సిఎం
- రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు
- సిరిసిల్లలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రులు



**సిరిసిల్ల బ్యూరో, ఆగస్ట్ 18, ప్రభాతవార్త :** కులాలకు, మతాలకు అతీతంగా తెలంగాణలోని అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నారని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు.

## మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి అనారోగ్యంతో
# కన్నుమూత



2లో...

### రాజిరెడ్డి తలపై కోటిరూపాయల నజరాన
### పెద్దపల్లి జిల్లా మంథనిలో విషాదం

**మంథని - ప్రభాతవార్త :** నాటి పీపుల్స్‌వార్ నేటి మావోయిస్టు అగ్రనాయకుడు నాలుగు దశాబ్దాలకు పైగా ఉద్యమబాటలో ఉండి కొండపల్లి సీతారామయ్య, సత్యమూర్తి, గణపతి లాంటి అగ్రనాయకులతో కలిసి పనిచేసిన మల్లా రాజిరెడ్డి (74) అలియాస్ సంగ్రామ్‌అలియాస్ దేశ్‌పాండే అలియాస్ గోపన్న మీసాలన్న అనారోగ్యంతో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ అడవుల్లో కన్నుమూశారు. మావోయిస్టులు రాజిరెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పించే వీడియోను సోషల్ మీడియాలో పోస్టుచేయటంతో మావో అగ్రనేత రాజిరెడ్డి కన్నుమూసిన విషయం శుక్రవారం బాహ్య ప్రపంచానికి తెలిసింది. మావోయిస్టు అగ్రనేత స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలోని శాస్త్రుల్లపల్లె రాజిరెడ్డి ఇంటర్ పూర్తి చేసిన తరువాత 1982-83లో పీపుల్స్‌వార్ పార్టీలో చేరాడు అనాటి పరిస్థితులకు వ్యతిరేకంగా ఆయన పీపుల్స్‌వార్ నక్సల్స్‌లో చేరి భూసామ్య వ్యవస్థపైన పోరాటం చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** విద్యార్థినిలకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని బైపాస్ రోడ్‌లోని నర్సింగ్ కాలేజిని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అకస్మికంగా తనిఖీ చేశారు. మోను ప్రకారం భోజనం అందించడం జరుగుతుందని విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. అనతంరం విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ భోజనం చేశారు.

## జిడికె 11వ గనిలో ప్రమాదం

2 లో..

- సైడ్ వాల్ కూలి ప్రైవేట్ కంపెనీ కార్మికుడు మృతి
- కంపెనీ నిర్లక్ష్యంతోనే అంటూ కార్మిక నాయకుల ఆరోపణ



**గోదావరిఖని, ప్రభాతవార్త:** జిడికె 11వ గనిలో గురువారం రాత్రి ప్రమాదం చోటు చేసుకుంది. బుల్లెట్ షిఫ్ట్‌లో గనిలోని 39ఎల్/21ఆర్ మూడవ సీమ్ నార్త్ సిఎం డిస్ట్రిక్ట్‌లో సైడ్ వాల్ కూలి ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో జెఎంసి అనే ప్రైవేట్ కంపెనీకి చెందిన ఆపరేటర్ కృష్ణ మురారీ మృతి చెందాడు. మృతదేహాన్ని గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా కృష్ణ మురారీ కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. మృతదేహాన్ని శుక్రవారం పలువురు రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల నాయకులు పరిశీలించారు.

# మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి అనారోగ్యంతో కన్నుమూత

మొదటి పేజీ తరువాయి..



రాజిరెడ్డి క్రమక్రమంగా పీపుల్స్ వార్ నక్సల్స్ ఉద్యమంలో కీలకభూమిక పోషించటంతో పాటు అనేక అగ్రనాయకులతో కలిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాడు. పీపుల్స్ వార్ ను మావోయిస్టులో విలీనం చేయటంలో కూడ రాజిరెడ్డి కీలక పాత్ర పోషించారు. చత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల ఇంఛార్జీగా వ్యవహరిస్తు మావోయిస్టుల ఉద్యమాన్ని ముందుకు తీసుకెలుతున్నారు. 74 సంవత్సరాల వయసులో కూడా మావోయిస్టు ఉద్యమాన్ని నడిపిస్తూ అనారోగ్య బారిన పడటంతో చికిత్స పొందుతూ కన్నుమూశాడు. కాగా రాజిరెడ్డిపైన దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పోలీసులు కేసులు నమోదు చేశారు. అదేవిధంగా రాజిరెడ్డిపై ప్రభుత్వం కోటిరూపాయల రివార్డు కూడ ప్రకటించింది. రాజిరెడ్డిమావోయిస్టు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా 2008లో కేరళలో పోలీసులు అరెస్టు చేశారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు హత్య కేసులో రాజిరెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు అన ంతరం మరో కేసులో మెట్‌పల్లి కోర్టులో ఖమ్మం జిల్లా పోలీసులు మరో కేసులో పీటి వారెంట్‌పైన హాజరుపర్చారు. కాగా వివిధ కేసుల్లో నిందితుడిగా ఉన్న రాజిరెడ్డి కరీంనగర్ జైలులో రెండున్నర సంవత్సరాలు ఉన్నాడు 2008 జనవరిలో కరీంనగర్ రూరల్ పోలీసుస్టేషన్‌లో రాజిరెడ్డిపైన కుట్రకేసు నమోదు చేశారు. అదేవిధంగా ఉమ్మడి అదిలాబాద్‌జిల్లా తపాలాపూర్‌లో నలుగురిని హత్యచేసిన కేసులో పోలీసులు రాజిరెడ్డిని నిందితునిగా చేర్చారు. అదేవిదంగా రాజిరెడ్డిపై



ఉమ్మడి రాష్ట్రంలో పీపుల్స్‌వార్ నక్సల్స్ హత్య చేసిన తొలికేసులో రాజిరెడ్డిని నిందితునిగా చేర్చారు. తపాలాపూర్ హత్యకేసులో ఏ1 గా కొండపల్లి సీతారామయ్య, ఏ2గా రాజిరెడ్డి ఉన్నారు. వివిధకేసుల్లో జైలులో ఉన్న రాజిరెడ్డి 2013లో విడుదల కాగానే తిరిగి అజ్ఞాతంలోకి వెళ్లాడు. అనంతరం ఆంధ్రా, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల ఇంఛార్జీగా ఉంటూ మావోయిస్టు కార్యకలాపాలను అమలు చేస్తున్నాడు. రాజిరెడ్డి మృతి మావోయిస్టులకు తీరనిలోటుగా చెప్పవచ్చు రాజిరెడ్డి మృతదేహం వద్ద మావోయిస్టులు నివాళులు అర్పిస్తున్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. మావోయిస్టు అగ్రనేత మల్ల రాజిరెడ్డి సోదరుడు మల్ల భూంరెడ్డి ప్రస్తుతం శాస్త్రుల్లపల్లిలోని ఆయన స్వంత ఇంటిలోనే ఉంటున్నాడు. రాజిరెడ్డి కుమార్తె స్నేహలత హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిలో కొనసాగుతుంది. రాజిరెడ్డి మరణం మంథని ప్రాంతంలో విషాదం నింపింది.. కాగా తన సోదరుని మృతదేహం తమకు అప్పగిస్తే స్వగ్రామంలో అంత్యక్రియలు చేసుకుంటామని దీనికి ప్రభుత్వం సహకరించాలని రాజిరెడ్డి సోదరుడు భూంరెడ్డి కోరుతున్నాడు.

# జిడికె 11వ గనిలో ప్రమాదం

మొదటి పేజీ తరువాయి..



మృతదేహాన్ని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరిశీలించి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. కంపెనీ రక్షణ చర్యల్లో విఫలం కావడం వల్లనే ప్రమాదం జరిగిన కార్మికుడు మృతి చెందాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటి రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతదేహాన్ని కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పరిశీలించి, కుటుంబాన్ని ఓదార్చి, కేవలం ఉత్పత్తి కోసమే సింగరేణి ఆరాట పడుతుందని, ఈ క్రమంలో కార్మికుల ప్రాణాలను గాల్లో కలుపుతుందని, వెంటనే మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి,



హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్, హెచ్ఎంఎస్ రీజనల్ సెక్రటరీ రాజలింగులు వేర్వేరుగా కార్మికుని మృతదేహాన్ని పరిశీలించి, యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం చోటు చేసుకుందని, కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని, కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్ ఈ సంఘటన పట్ల విచారం వ్యక్తం చేస్తూ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగిందని, కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని, కుటుంబానికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**నష్టపరిహారం అందించేందుకు అంగీకారం...** మృతుడు కృష్ణ మురారీ కుటుబానికి మొత్తం 90లక్షల రూపాయలు చెల్లించేందుకు జెఎంసి యాజమాన్యంతో కార్మిక సంఘాలకు జరిగిన చర్చల్లో ఒప్పందం జరిగింది. యాక్సిడెంట్ బెనిఫిట్ ద్వారా 65లక్షల రూపాయలు, జెఎంసి యాజమాన్యం 25లక్షల రూపాయలు మొత్తం 90లక్షల రూపాయలు మృతుని కుటుంబానికి చెల్లించేందుకు అంగీకరించినట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు.

# ప్రభుత్వం మొండి పట్టు వీడాలి

**- సమానపనికి సమాన వేతనం ఇవ్వాలి - ఆడబిడ్డలతో పెట్టుకుంటే భస్మం అవుతారు - ఎఎన్ఎంలు కన్న తల్లిలా సేవలు అందిస్తున్నారు.**

**- రెగ్యులరైజ్ చేసే వరకు అండగా ఉంటా - ఎఎన్ఎంల నిరసనలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం మొండి వైఖరి వీడి ఒకే శాఖ,ఒకే విధమైన సేవలు అందిస్తున్న జీత భత్యాల్లో తేడా పిలుపులోనూ తేడా ,చూపించడంలో ఆంతర్యం ఏమిటని రాష్ట్ర ప్రభుత్వాన్ని మాజీ మంత్రి,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రశ్నించారు.రాష్ట్రంలో ప్రాథమిక వైద్య సేవలు అందింపజేసే సెకండ్ ఎఎన్ఎంగా పేర్కొనబడుతున్న వారిని క్రమబద్దీకరించాలనే భావనతో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా చేపడుతున్నటువంటి నిరసనకు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్‌లు సంఘీభావం శుక్రవారం తెలిపారు.మూడు రోజులుగా జగిత్యాల ఆర్డీవో,కార్యాలయం ముందు ఎఐటియుసి ఆధ్వర్యంలో తెలంగాణ ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ నేతృత్వంలో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఎఎన్ఎంలు పెద్ద ఎత్తున హాజరై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మండిపడ్డారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కుటుంబాలను వదిలి,ప్రాణాలను పణంగా పెట్టి రోగులకు స్వంత వారకు దగ్గరకు



రాకున్నా ఒక సోదరిలాగా ఎఎన్ఎంలు సేవలు అందించారని గుర్తు చేశారు. ఎఎన్ఎంలు రెండు రకాలుగా పిలువడం సమంజసం కాదని, ఒకే విధమైన సేవలు అందిస్తున్నప్పుడు ఒకటవ ఎఎన్ఎంలు,రెండవ ఎఎన్ఎంలు అని పిలవడం సమంజసం కాదని న్యాయస్థానానికి పోయినా చెల్లదని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు బండ శంకర్,ముంజాల రఘువీర్‌గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు,ఎఎన్ఎంలు వెంగల నీరజ, పద్మ, జమున, మమత, రాధ, శిరీష, పి.శిరీష, మేరి, ఎలిజబేత్‌రాణి, గణిత, శారద, దీవెన, సరోజ, ఊర్మిళ, ఎ.లత, కోమల, శైలజ, లక్ష్మి, భాగ్య, రామక్క, అరుణ, సంధ్య, సత్యగంగా, పుష్ప, విజయలక్ష్మి, జయప్రద, సునీత, చిలుకమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసీఆర్ నాయకత్వంలో

# అన్ని వర్గాలకు న్యాయం

మొదటి పేజీ తరువాయి..





శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని మంత్రి కెటిఆర్ పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ ఒక కులానికో, మతానికో సంబంధించిన వ్యక్తి కాదని ఆయనది ఆత్మగౌరవ పోరాటమన్నారు. పది మందితో పోరాటాన్ని ప్రారంభించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన మహనీయుడు పాపన్న గౌడని కెటిఆర్ పేర్కొన్నారు. కెసిఆర్ కూడ అదే మార్గంలో తెలంగాణ పోరాటం చేసి గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగుర వేశారని కెటిఆర్ తెలిపారు. సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్, సాగు, తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపడం జరిగిందన్నారు. టాటాలు, బిర్లాలు కాదు..తాతల నాటి కులవృత్తులు బాగుపడాలనేది తమ లక్ష్యం అన్నారు. వెయ్యి గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్‌గా మార్చడం జరిగిందని ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. మల్కపేట రిజర్వాయర్‌ను వచ్చే నెలలో సిఎం కెసిఆర్ ప్రారంభించనున్నారని కాళేశ్వరం ప్రాజెక్ట్ మానేరులో 365 రోజులు నీరు పారుతుందన్నారు.

**- సమైక్య రాష్ట్రంలో నేతన్నలు, గీతన్నల అష్టకష్టాలు**

**- స్వరాష్ట్రంలో కుల వృత్తులకు పూర్వ వైభవం**

**- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

సమైక్య రాష్ట్రంలో నేతన్న, గీతన్నలు అష్టకష్టాలు పడ్డా అప్పటి ప్రభుత్వాలు కనీసం పట్టించుకోలేదని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. స్వరాష్ట్రం తెలంగాణలో కుల వృత్తులకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. నాగరికత నేర్పిన వృత్తులు కుల వృత్తులన్నారు. గౌడ్‌లు తమ వృత్తిని గౌరవించాలని సిఎం కెసిఆర్ అన్ని వృత్తులకు సమాన గౌరవం ఇచ్చి ఆదరించారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. హైదరాబాద్‌లో కూడ నీరాను విక్రయించేందుకు నీరా కేఫ్ ఏర్పాటు చేశామని బెంజ్ కారులో వచ్చి దనికులు నీరా తాగి వెళుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 70 వేల మంది గీత కార్మికులకు పింఛన్ ప్రభుత్వం అందిస్తుందని వైన్ దుకాణాలలో కూడ 15 శాతం రిజర్వేషన్‌ల అమలు చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో అన్ని కులాలకు విలువైన జాగాలను కేటాయిస్తున్నామని తెలిపారు. ట్యాంక్ బండ్‌పై 3 కోట్ల రూపాయలతో సర్దార్ సర్వాయి పాపన్న నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. సర్దార్ పాపన్న గౌడ్ వారసులుగా మేలు చేసిన వ్యక్తులకు గీతన్నలు అండగా ఉంటారని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాలలో సినిమాలు అన్నీ తెలంగాణ పల్లెల్లోనే తీస్తారని అద్యాత్మిక, పర్యాటక టూరిజంకు తెలంగాణ కేంద్ర బిందువుగా మారుతుందన్నారు. గౌడన్నలకు మేలు చేసిన ప్రభుత్వానికి అందరు అండగా ఉండాలని ఆయన పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, టెక్స్‌టైల్స్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతు సమితి జిల్లా అధ్యక్షుడు గద్దం నర్సయ్య గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ వెంచర్లు..

**-వ్యవసాయభూమలను ఫ్లాట్స్‌గా మారుస్తూ విక్రయాలు..**

**-నూతన పంచాయితీరాజ్ చట్టం వచ్చినా ఆగని అక్రమ వెంచర్లు..**

రామగిరి-ప్రభాతవార్త



మండలంలో అనుమతి లేకుండా విచ్చలవిడిగా వ్యవసాయభూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు లేఔట్లుగా మార్చి విక్రయాలు చేస్తున్నారు. వ్యవసాయ భూములను ఎలాంటి అనుమతి లేకుండానే ఫ్లాట్స్ గా మార్చి విక్రయాలు చేస్తున్నారు.అడ్డగోలుగా అక్రమ వెంచర్లు ఏర్పాటు చేయడంతో వ్యవసాయ భూములు కనుమరుగవుతున్నాయి.నాలా కన్వర్షన్,డిటిసిపి అనుమతి లేకుండానే జోరుగా విక్రయాలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా ప్రజలను మోసం చేస్తూన్నారు.సొంత ఇంటికోసం భూములు కొనుగోలు చేస్తున్న మధ్యతరగతి ప్రజల ఆశలను రియ లేస్టేట్ వ్యా పారులు సొమ్ము చేసుకుంటున్నారు.కాసులకు కక్కుర్తి పడి నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు.కొత్త పంచాయతిరాజ్ చట్టాలు వచ్చిన అక్రమ వెంచర్లు మాత్రం ఆగడం లేదు.నిబంధనల ప్రకారం నాలా పన్ను చెల్లించిన తర్వాత వ్యవసాయ భూములను లేఔట్ చేసి వ్యవసాయేతర భూములుగా మార్చాలి.కాని మండలంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది.ఈ విషయంపై సంబంధిత అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదన్న ఆరోపనలు వినిపిస్తున్నాయి.పెద్దపల్లి జిల్లాగా ఏర్పడడంతో భూముల ధరలు పెరిగిపోయాయి.దీంతో రియలేస్టేట్ వ్యాపారులు చుట్టు ప్రక్కల గల వ్యవసాయ భూములను కొనొగోలు చేసి అనుమతి లేకుండానే ఫ్లాట్లుగా,వెంచర్లుగా మార్చి ఎలాంటి సౌకర్యం లేకుండానే విక్రయాలు చేస్తున్నారు.

### రోడ్డుకు ఆనుకోనే వెంచర్లు...

మండలంలో రహదారుల విస్తరణ,నివాస స్థలాలకు డిమాండ్ పెరగడంతో అనేక వెంచర్లు వెలుస్తున్నాయి.మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రదాన రహదారుల వెంట అనేక వెంచర్లు వెలిశాయి. ప్రదాన రహాదారులకు సమీపంలో భూములను చదును చేసి ఫ్లాట్ప్‌గా మార్చి విక్రయాలు చేస్తున్నారు. సాగుభూములు అన్యక్రాంతమవుతూ నివాస ప్రాంతాలుగా మారుతున్నాయి.రియల్ ఎస్టేట్ వ్యాపారులు డీటీసీపీ లే ఔట్ల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తూ విక్రయాలు చేస్తూన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ప్రత్యేకతల పేరుతో బురడీ....

వెంచర్లలలో డీటీసీపీ లే ఆవుట్‌ల పేరుతో అమయాకులను బురడీ కొట్టిస్తున్నారు. డీటీసీపీ లే ఆవుట్ ఉంటే ఆ వెంచర్‌లలో అన్ని రకాల వసతులు కల్పించాలి. 33 ఫీట్ల రోడ్డు, బీటీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,ప్రహారీ, వాటర్ పైపు లైన్, సంప్, ఎల్‌క్ట్రీసిటీ, వీది లైట్స్, ఓపెన్ జీమ్, వాలీబాల్, షటిల్ కోర్టు, పార్కు, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, రోడ్డుకు ఇరువైపులా చెట్లు, స్పాట్ రిజిస్ట్రేషన్ వాంటి సౌకర్యాలు కల్పించాలి.కాని వెంచర్లు ఏర్పాటుచేయకుండనే తూతుమంత్రంగా సౌకర్యాలు కల్పించి రియల్ ఎస్టేట్ వ్యాపారులు సోమ్ముచేసుకుంటున్నారు. ఇప్పటికెనైన సంబంధిత అధికారులు స్పందించి మండలంలో అక్రమంగా ఏర్పాటు చేసినా లేఔట్లను తొలగించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## నేరాలు-దారుణాలు



## తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికునికి తీవ్రగాయాలు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంకు చెందిన గుర్రం భూమేష్ (30) అనే గీత కార్మికుడు శుక్రవారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి జారీ పడి తీవ్రంగా గాయపడ్డాడు. తన వృత్తిలో భాగంగా శుక్రవారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కి కళ్ళు గీసే సమయంలో వర్షం వల్ల తాడుజారీ ప్రమాదవశాత్తు కింద పడడం వల్ల ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న సమీపంలో గల గీత కార్మికులైన బావు శంకర్ గౌడ్ స్ధానిక గీత సంఘం అధ్యక్షులు యాగండ్ల సుమన్ గౌడ్ కిసమాచారం అందించగా, ఆయన వెంటనే స్పందించి, క్షతగాత్రుడు భూమేష్ గౌడ్ ని హుటాహుటినా జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. కాగా ఆయన పరిస్ధితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపినట్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు సుమన్ గౌడ్ తెలిపారు. గీత వృత్తిపై ఆధారపడ్డ భూమేష్ గౌడ్ కు ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు యాగండ్ల సుమన్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విద్యుత్ షాక్‌తో మృతిచెందిన గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన కొంపల్లి రాజమల్లు కుటుంబాన్ని శుక్రవారం సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెకె మహేందర్‌రెడ్డి పరామర్శించారు. విద్యుత్ షాక్‌తో మృతి చెందడం దురదృష్టకరమని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ధ్వంసం అయిన ఈ రోడ్డును బాగుచెయ్యండని ఆవేదన

చిగురుమామిడి, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన రోడ్ల ధ్వంసంతో రాకపోకలకు అంతరాయం కలిగిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా చిగురుమామిడి-రేకొండ గ్రామాల మధ్య కుంట సమీపంలో రోడ్డుకు అతి సమీపంలో వరద నీటి దాటికి భారీగా రోడ్డు ధ్వంసం అయింది. ఆదమరిచి ప్రయాణీకులు, వాహనదారులు ఈ దారి నుండి వెళ్ళారో ఇక అంతే సంగతులని బాటసారులు అంటున్నారు. నిత్యం ఈ దారి నుండి రేకొండ గ్రామస్థులు ఎక్కువగా వెళ్తుంటారు. ఇటీవల రెండు, మూడు ప్రమాదాలు కూడా ఈ చోటులో జరిగినట్లు సమాచారం. ఇట్టి సమస్యపై రెండు గ్రామాల ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు దృష్టి సారించి వెంటనే సమస్యను పరిష్కరించి, మరామ్మత్తు చేయించాలని ఇరు గ్రామల ప్రజలతో బాటు మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా వర లక్ష్మీవ్రత పూజ

తిమ్మాపూర్,ప్రభాతవార్త:



శ్రావణ శుక్రవారం వరలక్ష్మీవ్రతాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.శ్రావన మాసం మొదటి శుక్రవారం రోజున తిమ్మాపూర్ మండలం గొల్లపల్లిగ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివాలయంలో మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో ఆచరించారు. ఈ సందర్భంగా మహిళలులక్ష్మీదేవిని అలంకరించి నగదు,బంగారు, ఆభరణాలతో హారాలుగా చేసి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహంచి పెద్ద వారి నుంచి ఆశీర్వాదలు స్వీకరంచారు.అనంతరం ఆలయ కమీటి ఛైర్మన్ మేడిపల్లి జనార్ధన్ రెడ్డి ఆద్వర్యంలో అన్నదాన కార్యాక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమీటి సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు

## ఆలయంలో నందగిరి గ్రామ ప్రజలు పూజలు

పెగడపల్లి, ప్రభాతవార్త : మండలంలోని ఆరవెల్లి గ్రామంలో నాయకురాలి ఆలయంలో నందగిరి గ్రామ ప్రజలు సర్పంచ్ గాజుల రాకేష్ సమక్షంలో శుక్రవారం మొక్కులు తీర్చుకున్నారు. కుల సంఘాల అధ్వర్యంలో ఆమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం రొడ్డెక్కిన బిజేపి

తిమ్మాపూర్,ప్రభాతవార్త:



నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు ఎన్నికల సందర్భంగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రకటించిన మేనీఫెస్టో హామీలను అమలు చేయాలని, అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం మానకొండూర్,కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ల ఆధ్వర్యంలో బిజేపి శ్రేణులు రోడ్డెక్కారు.అలూగునూర్ చౌరస్తాలో సుమారు అర గంట పాటు రాస్తారోకో చేశారు.రాస్తా రోకోతో హైదరాబాద్,వరంగల్ ప్రధాన రహదారీలో భారీగా ట్రాఫిక్ స్తంబించింది.పోలీసులు రంగ ప్రవేశం చేసి బిజేపి నేతలను అరెస్టు చేసి పోలీసుల శిక్షణ కేంద్రానికి తరలించారు.ఈ సందర్భంగా బిజేపి నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలను అమలు చేయడంలో విఫలమైందని ఎద్దేవా చేశారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారని బిసీబంధు,మైనార్టీ బంధు,గిరిజన బంధు,గృహలక్ష్మీలాంటివి ప్రకటించారిని అవి ఒక్కరికి రూపాయిఅందలేదని విమర్శించారు.రాష్ట్రనాయకులు బాస సత్యనారాయణ,ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,దరువుఎల్లన్న సొల్లు అజయ్ వర్మ,జాన పట్ల స్వామీ,అధికార ప్రతినిధి బొంతల కల్యాణ్ చంద్ర,తిమ్మాపూర్ బిజేపి మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారీ,రాపాక ప్రవీణ్ పాల్గోన్నారు.

## డాక్టరేట్ అధ్యాపకునికి సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టరేట్ పట్టా పొందిన జంతుశాస్త్ర ఉపన్యాసకులు కొమ్ము వెంకట బిక్షమయ్యను శుక్రవారం కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మోనాడ్ యూనివర్సిటీలో డెంగ్యూ వైరస్‌పై అధ్యాయనం చేసి యూనివర్సిటీకి తిసీస్ సమర్పించారు. ఇందుకు గాను అధ్యాపకులు బిక్షమయ్యకు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థీ లోకానికి తన యెక్క పీహెచ్‌డీ దిక్సూచి కావాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రన్సిపాల్ పిట్ల దాసులతో పాటు పలువురు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి పట్టణ అభివృద్ధి కోసం రూ.15 కోట్లు నిధులు మంజూరు

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ అబివృద్ధి కోసం టియుఎఫ్ఐడిసికి సంబంధించి రూ.15 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.మంత్రి శుక్రవారం ఫోన్ ద్వారా మాట్లాడుతూ ఇట్టి నిధుల మంజూరు గురించి వివరిస్తూ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధిపనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL FAMILY COURT AT KALPATHARU COMPLEX, HYDERABAD**

**F.C.O.P. No. 1656 OF 2021**

**BETWEEN:**

**Sayaveni Naresh,** S/o. Rajaiah, Age: 31 years, Hindu, Occ: Self Employee, R/o. H.No. 13-3-64, Thilaknagar, Vittalanagar, Godavarikhani, Peddapalli district.

**.... Petitioner**

**AND**

**Sayaveni Varshini Sindhiya, W/o. Sayaveni Naresh,** D/o. Chanda Ramesh, Age:26 years, Occ: Student, R/o. H.No. 4-69/42/2/22, Near KCR Building, Theegalaguttapally, Karimnagar.

**...Respondent**

Notice is hereby given for all concerned that petitioner Sayaveni Naresh, S/o. Rajaiah, Age: 31 years, Hindu, Occ: Self Employee, R/o. H.No. 13-3-64, Thilaknagar, Vittalanagar, Godavarikhani, Peddapalli district filed an restoration of conjugal rights vide no. F.C.O.P. No. 1656 of 2021, before the Hon'ble I Additional Family Court At Kalpatharu Complex, Hyderabad. This case is posted for appearance of Respondent i.e Smt. Sayaveni Varshini Sindhiya, W/o. Sayaveni Naresh, D/o. Chanda Ramesh, Age:26 years, Occ: Student, R/o. H.No. 4-69/42/2/22, Near KCR Building. Theegalaguttapally, Karimnagar on Date: 24.08.2023.

Therefore informing that you Smt. Sayaveni Varshini Sindhiya (Respondent) should present before this Hon'ble I Additional Family Court At Kalpatharu Complex, Hyderabad personally or with through your advocate on Date: 24.08.2023.

**V. ROOPESH KUMAR REDDY**
ADVOCATE Flat No.G-1, Bharathi Nilayam Apartment, Women's Cooperative Society. Road No.2, Jubilee Hills, Hyderabad.
Cell No. 7799500009.

# అట్టహాసంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా బహుజన విప్లవ వీరుడు, గోల్కొండ చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రాంతంలో గౌడ్ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనర్స్, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లాలోని మారుమూల గ్రామంలో జన్మించి అప్పటి తెలంగాణ మొఘల్ రాజు అప్పటి పాలకుల, అంతకంతకు పెరుగుతున్న ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చేయాలని, తాబేదారులు, జమీన్‌దారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగు వారి జెండా ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించారు. పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కానీ, ధనం కానీ, అధికారం కానీ లేకపోవడంతో గెరిల్లా సైన్యాన్ని తయారు చేసి, ఆసైన్యం ద్వారా మొగలు సైన్యంపై దాడి చేసి తన సొంత ఊరు ఖిలాషాపూర్‌ని రాజధానిగా చేసుకొని 1675లో సర్వాయిపేటలో తన రాజ్యాన్ని స్థాపించడారు. అతని తరువాత పోరాడటానికి గెరిల్లా సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలకు పెంచగల సామర్థ్యం అతని 10వేల నుండి 12వేల విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యని తయారు చేసుకున్నాడు. తన సైన్యంతో వారిని ఎదురించి ధీరుడిగా నిలిచారన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ ప్రతినిధులు తాడూరి సతీష్‌గౌడ్, గంగాధర్‌గౌడ్, రాజవర్ధన్‌గౌడ్, సాయికృష్ణగౌడ్, వెంకటేష్‌గౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్, బీజేపీ పట్టణ కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదవేణి మహేష్, ఇందూరి తిరుమలవాసు, యూసుఫ్‌నగర్ సర్పంచ్ గుగ్గిల్ల తుక్కారాంగౌడ్, మండలాధ్యక్షుడు ముత్యం సత్యనారాయణగౌడ్, కౌన్సిలర్ పెండెం గణేష్, మాడవేని నరేష్, మెట్‌పల్లి అధ్యక్షుడు బొడ్ల రమేష్, మండలాధ్యక్షుడు పంచిరి విజయ్, మెట్‌పల్లి రూరల్ అధ్యక్షుడు రాజ్‌పాల్, మార్గం లావణ్య, సౌజన్య, లక్ష్మీ, అంజమ్మ, లక్ష్మీ, రాజగంగు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అథ్లెటిక్స్‌లో కేపీఎస్ విద్యార్థులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినిస్టేడియంలో జిల్లా స్థాయి పరుగు పందెంలో కోరుట్లలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో చక్కని ప్రతిభ చూపారు. పాఠశాలలో 7వ తరగతి జి.మనోజ్ఞ 6వందల మీటర్లు, 9వ తరగతి మణికంఠ, హర్ష వర్ధన్, పూజిత 1500వందలు, 9వ తరగతి నిషిత, చరణ్‌తేజ, 8వ తరగతి చెందిన 8వందల మీటర్ల రన్నింగ్‌లు ఎంపిక ఎన్నికైనట్లు జిల్లా ముత్యం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేష్, పీఈటీ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఓటరు అవగాహన ర్యాలీ

కథలాపూర్‌లో, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ నోడల్ అధికారి బి.నారాయణ ఆదేశాలతో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఓటరు నమోదు అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తూ బస్టాండ్, గాంధీచౌరస్తా వరకు వెళ్లి మానవహారంగా ఏర్పడి ఓటర్లను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గౌసు రెహమాన్, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, సర్పంచ్ కంటె సత్యనారాయణ, ఎంపీటీసీ గసికంటి లతవేణు, తహశీల్దార్ ముంతాజుబుద్దీన్, ఎంపీడీఓ జనార్దన్, ఖలీమొద్దీన్, నాగేశ్వర్‌రావు, రఫీఖ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పులి హరిప్రసాద్

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని పోతారం గ్రామానికి చెందిన పులి హరిప్రసాద్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పులి హరి ప్రసాద్ నియమిస్తూ గాంధీ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ నియామకపత్రం అందజేశారు. నూతనంగా పులి హరిప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, చేనేత కార్మికుల సమస్యల పరిష్కరానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాగానే పెద్దల దృష్టికి తీసుకపోయి తనవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, వేములవాడ నియోజకవర్గ ఇంచారీ ఆది శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# శ్రీ అష్టలక్ష్మీ ఆలయంలో ప్రారంభమైన శ్రావణమాస వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ఆదర్శనగర్‌లో శ్రీఅష్టలక్ష్మీ సమేత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆదిలక్ష్మీ అమ్మవారికి గాజులతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అధ్యక్షుడు బూరుగు రామస్వామిగౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే శ్రావణమాసం వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రామస్వామిగౌడ్-సుభద్ర దంపతులు పాల్గొని పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎలిశెట్టి భూమారెడ్డి, అంజయ్య, గంగాధర్, వెంకట్రాములు, రమణ, వెంకటేశ్వర్‌రావు, మహేష్, కిరణ్, భూమయ్య, సతీష్, అర్చకులు మధుసూదనచారి, ప్రసాద, శ్రీనివాస్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ నాయకులు అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు కోరుట్ల నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద మహాధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్, అధికార ప్రతినిధి తిరుమలవాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు, దళితులకు మూడేకరాల భూమి, నిరుద్యోగులకు జీవన భృతి, దళితబంధు, బీసీ బంధు, అర్హులకు డబుల్‌బెడ్ రూంలు వంటి ఏ ఒక్క హామీలు నెరవేర్చలేక పోయారన్నారు. నాయకులు శీలం వేణుగోపాల్, సునీత వెంకట్, సుదవేని మహేష్ గౌడ్, మాడవేని నరేష్, పెండెం గణేష్, పోతు గంటి శ్రీనివాస్, మురళి, బింగి వెంకటేష్, తుక్కారాంగౌడ్, పంచిరి విజయ్, రమేష్, రాజగోపాల, సత్యనారాయణ, యాదగిరి బాబు, పీసరి నర్సయ్య, మాసం ప్రసాద్, వెంకటి, నవీన్, మహేష్, నరేందర్, రమేష్, రణదీర్, శ్రీనివాస్, ప్రవీణ్, అనీల్, రంజిత్, వినయ్, అశోక్, రాజేందర్, జ్ఞానేశ్వర్, సాగర్ పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని చిన్నమెట్‌పల్లి, యూసుఫ్‌నగర్, సంగెం, మోహన్‌రావుపేట ఆయా గ్రామాల్లో సర్దార్ సార్వాయి పాపాన్న గౌడ్ జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి, స్వీట్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దొరల అరాచకాలను దౌర్జన్యాలను ఎదురించిన పోరాట యోధుడని సార్వాయి పాపాన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘ అధ్యక్షులు మోత్కురి సత్యం, పడాల శ్రీనివాస్, సర్పంచ్ నూతిపెల్లి గంగరాజు, ముత్తయ్య, ఉపసర్పంచ్ మారు శ్రీను, ఎంపీటీసీ పంచిరి విజయ్, పీఏసీఎస్ ఛైర్మెన్ బండి భూమయ్య గౌడ్, మారుతి, రమేష్, భూమయ్య, సత్యం, సురేష్, ప్రకాష్, శ్రీనివాస్, అయా గ్రామాల అధ్యక్షులు, డైరెక్టరులు, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్యూరిఫికేషన్‌పై అవగాహన సదస్సు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్యూరిఫికేషన్‌పై మండల బీఎల్ఓలతో తహశీల్దార్ కిషన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు, ఓటింగ్ భాగస్వామ్యం అవగాహన పెంపుదలతో భాగంగా "ఐ ఓటు ఫర్ ష్యూర్" అనే థీమ్‌తో ఈ నెల 19న ఉదయం ఆరుగంటలకు కృష్ణ మందిర్ టెంపుల్ నుండి నంది చౌరస్తా వరకు 5కే రన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ జగదీశ్వర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఆర్ఐ భూమేష్, రాజారాం, బీఎల్ఓలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ టికెట్ల కోసం దరఖాస్తు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరుతూ గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ టికెట్టు కోసం జువ్వాడి నర్సింగరావు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని దరఖాస్తు సమర్పించినట్లు తెలిపారు. ఆయన కోరుట్ల మండలాధ్యక్షుడు కొంతం రాజం, మెట్‌పల్లి పట్టణాధ్యక్షుడు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్‌కి దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రోగులకు కార్పొరేట్‌కి దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు అందిస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల అర్బన్,రూరల్ మండలానికి చెందిన 63 మంది లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.12.62 లక్షల విలువగల చెక్కులను,19 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన రూ.19 లక్షల విలువ గల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజక వర్గంలో ఇప్పటి వరకు 6 వేలపైన మందికి పైగా రూ.10 కోట్ల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించామని అన్నారు.కళ్యాణలక్ష్మి నిరుపేదల పాలిట వరం,ఉమ్మడి రాష్ట్రంలో సిఎం సహాయనిధి ఆంధ్రాకే పరిమితం,1.08 లక్షల మందికి రైతుభీమా వర్తింపు,బిసి కుల వృత్తులు అభివృద్ధికి కృషి,మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా కార్పొరేట్ విద్య,200 కోట్లతో మెడికల్ కళాశాల పనులు,ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం,నరాలు,గుండె, కిడ్నీ, క్యాన్సర్,తదితర వ్యాధులకు చికిత్స అందిస్తూ జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి పనుల్లో దూసుకుపోతుందని ఎమ్మెల్యే వివరించారు.1.80 కోట్లతో సిటి స్కాన్ ఏర్పాటు,100 పడకలను ఇప్పుడు 330 పడకలు చేశామని,కంటి శస్త్ర చికిత్సలు కూడా మన జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు ములసపు లక్ష్మి,పాలేపు రాజేంద్రప్రసాద్, జెడ్పిటిసి మహేష్,రైతు బంధు మండల కన్వీనర్ నక్కల రవీందర్‌రెడ్డి,సీనియర్ నాయకులు ముస్కు ఎల్లారెడ్డి,దావ సురేష్, సర్పంచుల ఫోరం చెరుకు జాన్,ఎంపిపిల ఫోరం మహేష్, ప్యాక్స్ వైస్ చైర్మన్ సురేందర్, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు కట్ట రాజేందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు, సర్పంచులు, ఎంపిటిసిలు,ఉప సర్పంచ్‌లు, ఎఎంసి,ప్యాక్స్ డైరెక్టర్‌లు,ప్రజా ప్రతినిదులు, అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న సేవలు,త్యాగాలు స్మరించుకోవాలి

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను త్యాగాలను స్మరించుకుంటూ ఆ దిశగా వివిధ కుల సంఘం నాయకులు నడవాలని,వారికి మార్గదర్శకం కావాలని స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశ హాల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతిని బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న గౌడ్ చిత్రపటానికి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంత,జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష,అదనపు కలెక్టర్ బిఎస్ లత,గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్ సంబంధిత కుల సంఘ నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ప్రభుత్వ పరంగా ఇంత ఘనంగా నిర్వహించుకోవడం శుభపరిణామం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏర్పడిన తర్వాత ఈ ప్రాంతం గర్వించదగ్గ వీరులు,ఎవరైతే సమాజానికి సేవ చేశారో,వాళ్లని గుర్తించిన ఏకైక వ్యక్తి మన రాష్ట్ర సిఎం కెసిఆర్ అని చెప్పారు.సర్వాయి పాపన్న గౌడ్ వీరోచితంగా పోరాడి విప్లవాలు చేశారని, ఆత్మగౌరవం కోసం వారి ప్రాణాలను సైతం అర్పించిన వ్యక్తి అయితే అలాంటి ఉద్యమ నాయకుడే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం వల్ల ఈ కార్యక్రమాన్ని అదికారంగా జరుగు తున్నాయని చెప్పుకోవచ్చు అని అన్నారు.సర్దార్ పాపన్న కిలా షాపూర్‌లో ఏ కోటన అయితే పాలించారో ఆ కోటకి మన ముఖ్యమంత్రి ఒక కోటి రూపాయలు కేటాయించి మరమ్మత్తులు చేపట్టడం సర్దార్ పాపన్న ఆనవాళ్లు గుర్తుంచుకునే విధంగా సమాజానికి తెలియజెప్పడం హర్షించదగ్గ విషయమని అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బహుజనులు ఏకమైతే సాధించలేనిది ఏమి లేదని అనే నినాదంతో సర్దార్ పాపన్న గౌడ్ నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.ప్రభుత్వపరంగా సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్నామని ఆనాటి కాలంలో అగ్రకులాలను చిన్న చూపు చూస్తున్నారని అర్హతలు ఉండి కూడా మేము ఎందుకు రాజులా బతకకూడదు అని విప్లవ భావజాలంతో మిత్రులతో



పంచుకోవడం 12 వేల మందితో ఉద్యమం వీరోచితంగా పోరాడి అందరికీ సుపరిపాలన అందించాలి అనే ఉద్దేశంతో చిన్న వయస్సులో రాజుగా చనిపోవడం అంటే చరిత్ర లెక్కించదగ్గ విషయమని అన్నారు.జిల్లాలో 71 మధ్యం షాపులను 14 షాపులను గౌడ కులస్తులకు కేటాయించడం జరిగిందని,గీత కార్మికులకు ఫించన్ ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ మాత్రమేనని అన్నారు.అనంతరం వివిధ కుల సంఘ నాయకులను గౌరవిస్తూ శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధకుల సంఘ నాయకులు బిసి సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను స్వాగతించిన సీనియర్ సిటిజన్స్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ తహశీల్దార్‌గా బాధ్య తలు స్వీకరిం చిన వరందన్ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసి యేషన్ జగి త్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశో క్‌కుమార్ ఆద్వర్యంలో సీనియర్ సిటిజ న్స్, పెన్షనర్ల ప్రతి నిధులు స్వాగతిస్తూ ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ పిలుపు,చట్టం పుస్తకాలను తహశీల్దార్‌కు బహుకరించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ గతంలో జిల్లాలోని మేడిపల్లి,పెగడపల్లి,ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో పనిచేసి ప్రజల అభిమానాన్ని పాత్రుడయ్యారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఏఓ రాజు మనోహర్ రెడ్డి,సీనియర్ సిటిజన్స్,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,ఉపాద్యాక్షుడు వెలముల ప్రకాష్,జగిత్యాల పట్టణ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు పి.సతీష్,రాజు పాల్గొన్నారు.

## బిసి జెఎసి అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్‌కు సన్మానం

జగిత్యాల,ప్రభాతవార్త :



టిబిసి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్‌ను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్ ,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతల చేతుల మీదుగా సన్మానించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి ఉత్సవాలు జరిగాయి.బిసిల సమస్యల పరిష్కారం,సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న హరి అశోక్‌కుమార్ ఆదర్శ బిసిల నేతగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి సాయిబాబా,జిల్లా బిసి,కుల సంఘాల నాయకులు, ఉద్యోగులు,అదికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## లక్ష్మి నారాయణను సన్మానించిన కలెక్టర్,ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల కలెక్టర్ భవనంలో శుక్రవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కలెక్టర్ బిసి రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణను సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతలు పాల్గొ న్నారు. వీరందరికీ,కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ముసిపట్ల లక్ష్మి నారా యణ కృతజ్ఞభావంతో ధన్యవాదాలు తెలిపారు.

## కృష్ణారావు మృతి పత్రిక రంగానికి తీరనిలోటు

జగిత్యాల,ప్రభాతవార్త :

దక్కన్ క్రానికల్,ఆంధ్రభూమి సంస్థల్లో బ్యూరో చీఫ్‌గా పనిచేసిన బాధ్యతలు నిర్వహించిన సీనియర్ పాత్రికేయులు సిహెచ్ఎంవి కృష్ణారావు ఆకస్మిక మృతి పత్రిక రంగానికి తీరనిలోటని జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, జగిత్యాల జిల్లా పూర్వ ఆంధ్రభూమి పాత్రికేయులు అన్నారు.ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలో కృష్ణారావు చిత్రపటానికి పూలమాల వేసి పాత్రికేయులు నివాళులర్పించారు. జగిత్యాల జిల్లా టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు,పూర్వ ఆంధ్రభూమి పాత్రికేయులు ఎన్.జయపాల్,జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్‌రెడ్డి,జిల్లా ఐజెయు నాయకులు కొప్పెర లక్ష్మారెడ్డి ,బద్దం నారా యణరెడ్డి,సారంగాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కాలగిరి శ్రీనివాస్‌రెడ్డితో పాటు పూర్వ ఆంధ్రభూమి జర్నలిస్టులు సౌడాల కమలాకర్,నాయిని శ్రీనివాస్, దూడం శ్రీశైలం,జలేంధర్,సత్యానంద్‌లు,కృష్ణారావు,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## త్వరలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం సుముఖం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో ఉన్నటువంటి ఉపాధ్యాయ స్థానాల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను టిఆర్టీ ద్వారా భర్తీ చేయడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి ,బోయినపల్లి ఆనందరావు తెలిపారు.జగిత్యాల అర్బన్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా వారు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ పోస్టులు 5 వేల పైచిలుకు ఖాళీగా ఉండగా,అందులో మన జగిత్యాల జిల్లాలో 108 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటి అన్నిటిని టిఆర్టీ ద్వారా భర్తీ చేయనున్నారు.జగిత్యాల అర్బన్ మండలంలోని లింగంపేట అంబారిపేట హస్నాబాద్ తిప్పన్నపేట్ గోపాల్‌రావుపేట మెతె,జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ శాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఊటూరి మహేష్,రాష్ట్ర ఉపాద్యాక్షులు కొలిచాల సత్యరాజు,జగిత్యాల అర్బన్ మండల శాఖ అధ్యక్షులు అబ్దుల్ బాసిత్,ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్,మహిళా నాయకులు ఉజగిరి జమున,చందన,శశికళ,మండల నాయకులు ప్రవీణ్,షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

మెట్‌పల్లి రూరల్ / మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద గల పాపన్నగౌడ్ విగ్రహానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని మండలంలోని పెద్దాపూర్ గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కాగా పెద్దాపూర్ నుండి ఆరపేట్ మీదుగా మెట్‌పల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు చెట్ల చంద్రశేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు కట్ట నర్సాగౌడ్, పట్టణాధ్యక్షుడు గుండా గాని విద్యాసాగర్‌గౌడ్, మెట్‌పల్లి మండల గౌడ సంఘ అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘ అధ్యక్షుడు మెరుగు చిన్న సుదర్శన్‌గౌడ్, మెట్‌పల్లి పట్టణాధ్యక్షుడు అలాల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు బండి అంజగౌడ్, కాశగౌడ్, మాజీ అధ్యక్షుడు మెరుగు రాజగౌడ్, శేఖర్‌గౌడ్, రాజేష్‌గౌడ్, ప్రకాష్‌గౌడ్, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు నేరెళ్ళ సుభాష్‌గౌడ్, గీతా పారిశ్రామిక పట్టణాధ్యక్షుడు పూదరి నర్సాగౌడ్, పున్నం శ్రీనివాస్‌గౌడ్, పుల్ల చిన్నయ్య, పుల్ల శేఖర్‌గౌడ్, అంజాగౌడ్, కార్మికులు పాల్గొన్నారు.

### మెట్‌పల్లి మండలంలో...

మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా మెట్‌పల్లి మండలంలో జగ్గాసాగర్‌గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్, ఆత్మనగర్ తదితర గ్రామాలలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు జరుపుల శ్రీనివాస్, లావణ్య, ఉపసర్పంచ్‌లు శ్రీధర్, విజయ్, నాయకులు అంజయ్య, నవీన్, లింబాద్రి, వాసుదేవ్, రాజేందర్, అల్లకొండ ప్రతాప్, వేముగంటి శ్రీనివాస్, నిశాంత్ కార్తీకేయ, పుల్ల జగన్‌గౌడ్, అల్లకొండ నర్సయ్య, లక్ష్మణ్‌గౌడ్, శంకర్‌గౌడ్, చేపూర రఘు, తదితరులు పాల్గొన్నారు.

### మల్లాపూర్‌లో...

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకుని మల్లాపూర్ మండల కేంద్రంలోని భారతమాత కూడలి వద్ద బహుజనుల చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను శ్రీరేణుక ఎల్లమ్మ కమిటి గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి జడ్పీటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే మండలంలోని సిరిపూర్ గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి సర్పంచ్ భూక్య గోవింద్ నాయక్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో రేణుక ఎల్లమ్మ కమిటి అధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, ఎంపిటిసి ఆకుతోట రాజేష్, వైస్‌చైర్మెన్ ముదాం శరత్‌గౌడ్, సర్వాయి పాపన్న గౌడ్ మండలాధ్యక్షుడు కోటగిరి ఆనంద్‌గౌడ్, ఆదిరెడ్డి, జీవన్‌రెడ్డి, సంఘ చిన్నరాజన్న, విడిసి చైర్మెన్ సిరిపురం రవీంధర్‌రెడ్డి, పెదిరెడ్డి లక్ష్మణ్, మోడల్ స్కూల్ చైర్మెన్ పెరుమాండ్ల రాజేందర్, గుర్రపు రాజాగౌడ్, బండి సత్యం, నవీన్, అనిల్, కుంటరాజు, సారా రాజశేఖర్, బండారి శేఖర్, బండి స్వామి, బండి సత్యం, గల్ఫ్ జెఎసి చైర్మెన్ గొట్టిపర్తి రమేష్, ఆకుల శ్రీనివాస్, ఎంపిటిసి రాంరెడ్డి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న హైదరాబాద్‌లో తపస్ ధర్నా

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఈనెల 21న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నిర్వహించనున్న ధర్నాల్లో ఉపాధ్యాయులు వేలాదిగా తరలిరావాలని సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీపెరంబుదూర్ లింబగిరి స్వామి జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్యలు పిలుపు నిచ్చారు. శుక్రవారం సంఘ సభ్యత్వాన్ని మండలంలోని మేడిపల్లి, సత్తెక్కపల్లి, రాజేశ్వర్ రావు పేట, ఆత్మకూర్, వెల్లుల్ల, రామ లచ్చ క్కపేటలతో పా టు పలు పాఠశాలల్లో ధర్నాకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 317 జిఓ బాధిత ఉపాధ్యాయులకు న్యా యం చేయాలని వారిని స్థానికత ఆధారంగా వారి స్వస్థలాలకు పంపించాలని డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాల్సిందేనని పాత పెన్షన్ విధానాన్ని పునరు ద్ధరించాలని పాఠశాలల్లో దీర్ఘకా లికంగా ఉన్న ఉపాధ్యా యుల పెండింగ్ సమస్యలు పరిష్కారం చాలని డిమాండ్ చేశారు. పిఆర్సీ కమిటి వెంటనే నియమించి ఐఆర్ ప్రకటించాలని ఉపాధ్యాయుల బదిలీల ప్రమోషన్ల షెడ్యూల్డ్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నర్సాగౌడ్, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రైతుల పక్షపాతి, రైతులకు అండగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పనిచేస్తున్నారని నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. రైతులకు రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో శుక్రవారం ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాస్కాబ్ చైర్మన్ మాట్లాడుతూ గతంలోని ప్రభుత్వాలు రైతులను పట్టించుకునే వారు కాదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం రైతుల విలువ తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో రైతుబంధు, రైతుల రుణమాఫీ అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ, గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గొరిటెని నారాయణరావు, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు రామాంజనేయగౌడ, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దవేని వెంకటి, మహిళా అధ్యక్షురాలు లక్కిరెడ్డి లత, ఉప సర్పంచ్ నాగరాజుగౌడ్, వైస్ ఎంపీపీ దోసల లత, నాయకులు సురేందర్‌రెడ్డి, లక్ష్మణ్, రాజారాం, గంధ్యాడపు రాజు, జంగంపల్లి శేఖర్‌గౌడ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గద్దర్ స్మారక సభ విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఈ నెల 21న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో తలపెట్టిన యుద్ధనౌక గద్దర్ స్మారక సభను విజయవంతం చేయాలని మాలమహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు పిలుపునిచ్చారు. మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట స్మారక సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గద్దర్ భౌతికంగా ప్రజల నుండి దూరమైన పీడిత ప్రజల కోరకు పోరాడి, తెలంగాణ ఏర్పాటులో తన ఆటపాట ద్వారా అనేక ధూం ధాము కార్యక్రమాలు నిర్వహించి దోపిడిదారుల నుంచి తెలంగాణను విముక్తి చేసిన మహనీయున్ని ప్రజలు ఏనాటికి మరువరని గుర్తుచేశారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలయినప్పుడే గద్దర్‌కు అర్పించే నిజమైన నివాళి అవుతుందన్నారు. నిర్వహించతలపెట్టిన స్మారక సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయి నివాళులు అర్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, నాయకులు దోసల ఉపేంద్ర, లక్కం బాబు, టేకుమల్ల బాలయ్య, దోసల రాజనర్సు, సత్యం, శంకర్, రాకేష్, శివాజీ, నర్సింలు, శివకుమార్, గణేష్, సాయిలుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త



# ఆలయ నిర్మాణ అలసత్వంపై బిజెపి ధర్నా

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని వెంపల్లి-వెంకట్రావుపేట్ గ్రామ గోదావరి నది తీరాన అతి పురాతన దేవాలయాల్లో ఒకటైన శ్రీ గంగా గౌరేశ్వరా దేవస్థాన నిర్మాణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసే దిశగా కృషి చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు బిజెపి శ్రేణులు మాట్లాడుతూ శ్రీ గంగా గౌరేశ్వరా దేవస్థానం పున నిర్మాణం కోసం పుష్కర సంవత్సరం 2015 సం.లో నిధులు విడుదల చేసి ఇప్పటికి 8 సం.లు పూర్తి కావస్తున్నా గుడి నిర్మాణం పూర్తి కాలేదని భగవంతుని దర్శనార్థం వచ్చే భక్తులకు అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇట్టి సమస్యపై ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆలయ నిర్మాణం పనులు పూర్తి దశలో చేపట్టి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పెనుకుల ఆశోక్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు మిట్టపల్లి దివాకర్, నాయకులు వేముల నరేష్‌గౌడ్, లింగాల తిరుపతి, బోగ శ్రీనివాస్, బియ్యం సురేష్, జై గణేష్, భూమేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుట్ట వద్ద కొండ్రికర్ల గ్రామస్థుల నిరసన

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలం కొండ్రికర్ల గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం గ్రామ శివారులోని గుట్ట వద్ద గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ పక్క గ్రామం అయిన కొనరావుపేట గ్రామ నాయకులు గుట్ట నుండి మట్టిని తరలిస్తూ గుట్ట ప్రాంతాన్ని కబ్జా చేస్తున్నారాని ఆరోపించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కొండ్రికర్ల గ్రామంలోని వాగులోని వరద ప్రవాహంకు తాత్కాలిక వంతెన కొట్టుకుపోవడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. దీంతో ప్రజల సౌకర్యార్థం పైపులపై మోరం పోసి పూర్తి చేసే క్రమంలో పెంట ప్రవీణ్ అనే వ్యక్తి గుట్ట వద్దకు చేరుకుని అక్రమంగా జెసిబి వద్దకు చేరుకుని డ్రైవర్‌పై దాడి చేసి రెండు సెల్‌ఫోనులు, రెండు లావాదేవి బుక్‌లను స్వాధీనం చేసుకుని ట్రాక్టర్ డ్రైవర్‌పై దాడి చేసి ఈ మూడింటిని కొనరావుపేట గ్రామానికి తరలించారాన్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న కొండ్రికర్ల గ్రామస్తులు హుటాహుటిన డ్రైవర్‌పై దాడి చేసి హింసించిన నేపథ్యంలో కొనరావుపేటకు వెళ్ళి జెసిబి, ట్రాక్టర్, డ్రైవర్‌లను తీసుకవచ్చినట్లు తెలిపారు. ఇట్టి విషయంపై ఎన్నిసార్లు ప్రభుత్వ సంబంధితాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని జిల్లా కలెక్టర్ స్పందించి ఈ సమస్యను పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండ్రికర్ల గ్రామస్తులు గడ్డం రాజరెడ్డి, ఆకుల శ్రీనివాస్, మెండె రమేష్, సిహెచ్.గంగాధర్, ఎ.సత్తయ్య, లక్ష్మీనారాయణ, వి.దేవదాస్, ఎ.సత్తమ్మ, రవళి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సరైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర కీలకం

**జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ప్రజలకు సరైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర కీలకం అని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పిఐబి అధ్వర్యంలో ఒక్క రోజు వర్క్ షాపు వర్తాలాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ హాజరయ్యరు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి జర్నలిస్టులు సానుకూల సందేశాలు ప్రచారం చేసి వాటి నుండి ప్రజల ప్రయెజనం పొందేలా చూడాలని అన్నారు. అప్రమత్తంగా ఉండాలని, తప్పుడు వార్తల వ్యాప్తిని అరికట్టాలని అన్నారు. జూయింట్ డైరెక్టర్ బాలకృష్ణ భారత ప్రభుత్వ తాజా విధానాలు కార్యక్రమాల గురించి తెలుసుకునేందుకు వీలుగా ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వర్క్‌షాప్ నిర్వహించిందని తెలిపారు. ప్రజల మధ్య సమాచార ప్రవాహం, తద్వారా సంబావ్య లబ్దిదారులకు చేరుతుందన్నారు. అభివృద్ధి వార్తలను విస్తృతం చేయడంలో మీడియా సానుకూల పాత్ర పోషిస్తుందని అన్నారు. పిఐబి విధుల పనితీరుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ అందించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మీడియా కమ్యూనికేషన్ ఆఫీసర్ వరగంటి గాయత్రి, సీనియర్ జర్నలిస్టు రాము, జగదీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాల పై కదిలిన యంత్రాంగం

**-ఏస్టేట్ నిర్వహకులకు నోటీసీలిచ్చిన పంచాయతీ కార్యదర్శి**

**-మూడు రోజుల్లో సమాదానం ఇవ్వాలన్న అధికారులు**

**-'వార్త' కథనానికి స్పందన**

కోనరావుపేట, ప్రభాతవార్త

అక్రమ కట్టడాలపై కొరడా ఝుళిపించేందుకు యంత్రాంగం కదిలింది. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ఏస్టేట్‌లో అక్రమంగా నిర్మిస్తున్న ఇళ్ల పై సమాదానం ఇవ్వాలనీ నిర్వహకులకు పంచాయతీ కార్యదర్శి నోటీస్‌లు జారీ చేశారు. బుధవారం 'ఏస్టేట్‌కు పర్మిషన్ ఏది' అనే కథనం వార్త దినపత్రికలో ప్రచురితం కావడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అక్రమ నిర్మాణాల పై వెంటనే చర్యలు తీసుకోవాలని డీపీవో రవీందర్‌కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో పంచాయతీ కార్యదర్శి అప్సాన ఏస్టేట్ నిర్వహకులు నోటీస్‌లు అందజేసి, మూడు రోజుల్లో సమాధానం ఇవ్వలేని యేడలా తీసుకపోయే చర్యలు నిర్వహకులు బాధ్యత వహించాలని ఆ నోటీస్‌లో పేర్కొన్నారు.



అదేవిధంగా మిగితా గ్రామాల్లో సైతం అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వాటి వివరాలను సేకరించాలనీ మండలాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

# ఓదెలలో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గ్రామశాఖ అధ్యక్షులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ అలాగే ఓదెల గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి సందర్భంగా పలువురు నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... ఆనాటి సమాజంలో జమీందారులు, జాగీర్ధారులు చేస్తున్న అరాచకాలను చూసి సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడు, తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతిక సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, గొప్ప పోరాట యోధుడు సామాన్య కుటుంబంలో పుట్టి, అతి గొప్ప స్ధాయికి ఎదిగిన వ్యక్తి ఆయన కేవలం వ్యక్తి మాత్రమే కాదు శక్తి, నిజాం పాలన పై తిరుగుబాటు చేసి ఆ పాలన పై యుద్ధం ప్రకటించారు. ఆయన మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టమని ఆయన పోరాటం భావి తరాలకు స్ఫూర్తి అందుకే సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు, సంఘం అధ్యక్షులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ డాక్టర్ సతీష్, ఉప సర్పంచ్ తీర్ధాల కుమార్, ఏఎంసి డైరెక్టర్ బుద్దె కుమార్, ఎస్ఎంస్ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు చింతం మొగిళి, తూడి సమ్మయ్య, బోడకుంటి శివయ్య, నాగపురి రవి, మార్క సదానందం, మార్క రవి, భోగే సదానందం, మార్క రమేష్, ఐలి శ్రీనివాస్, ఐలి స్వామి, నాగపురి పైడితాళ్ళ తిరుపతి, పోతిగంటి శ్రీనివాస్, పచ్చిమట్ల తిరుపతి, పోతిగంటి మహేష్, ఎండి. రఫీ, ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘాల ప్రతినిధులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# సర్వాయిపేటలో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన వేడుకలు

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండలం సర్వాయిపేట గ్రామంలో సర్ధార్ సర్వాయిపాపన్న గౌడ్ జన్మదిన వేడుకలు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని సర్వాయిపేట కొమ్ముగుట్టలోని సర్వాయిపాపన్న విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మొగల్ పాలకుల ఆధిపత్యాన్ని ఎదురించి బహుజన రాజ్యస్ధాపనకు పోరాటం చేసిన యోధుడు, బహుజన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ వేణుగోపాల్ రావు, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గాజుల రమేష్, దంచనాల శ్రీనివాస్, కూనమల మొండయ్య, కత్తుల శ్రీనివాస్, పెసర అశోక్, హనుమల్ల గోపాల్ రెడ్డి, భాషబోయిన కిరణ్, భరద్వాజ, సర్వాయిపేట గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అస్సాం శాసనసభ్యుని కి ఘన స్వాగతం పలికిన బిజెపి నేతలు

వీణవంక, ప్రభాత వార్త:



అస్సాం రాష్ట్రం నుండి వారం రోజుల పాటు హుజురాబాద్ ని యోజక వర్గంలో పర్యటించేందుకు శుక్ర వారం హుజురాబాద్ పట్టణానికి విచ్చేసిన సోనారి శాసన సభ్యుడు దరమేశ్వర్ కొన్వర్‌కు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల రఘు, జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, హరీష్ లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.





# కరోనా సమయంలో ఏఎన్ఎం సేవలు మరువలేనివి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణలో కరోన సమయంలో ఏఎన్ఎం సేవలు మరవలేవని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేకే మహేందర్ రెడ్డి అన్నారు. రెండవ ఏఎన్ఎంలు డిమాండ్ నేరవేర్చాలని దీక్ష శుక్రవారం 3వ రోజుకు చేరింది. దీక్షకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేకే సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడడానికి విధులు నిర్వహించారని అన్నారు. నోటిఫికేషన్ వద్దు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అన్నారు. న్యాయమైన డిమాండ్లు వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అకునూరి బాల్‌రాజు, బీసి సంఘుల అధ్యక్షుడు ఎల్లప్ప, తంగళపల్లి మండల అధ్యక్షుడు ప్రవిణ్, వేణు, ఖాజ, మునిగేల రాజు, మల్లేశం, పంతం రవి, తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం..

**-సుద్దాలలో పాపన్న విగ్రహాఆవిష్కరణ**

కోనరావుపేట, ప్రభాతవార్త



సర్ధార్ సర్వాయి పాపన్న ఆశాయాలను కొనసాగిద్దామని సర్పంచ్ ఉప్పుల దేవలక్ష్మి అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో సర్ధార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాపన్న పోరాట స్ఫూర్తి పలువురికి ఆదర్శకదాయమన్నారు. ముస్లిం రాజులకు వ్యతిరేకంగా పోరాటం చేసి, గోల్కొండ కోటాను కైవసం చేసుకోని, ముస్లిం రాజులకు సవాలుగా నిలిచాడన్నారు. ప్రతి యేటా ఆయన జయంతి వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎరవెల్లి నాగారాజు, ఎంపీటీసీ కాశవేణి మమత, కొలనూర్ ప్యాక్స్ వైస్ చైర్మన్ కాశవేణి మహేష్‌యాదవ్, గ్రామ సెస్ ప్రతినిధి భూమేష్, నాయకులు మహేష్‌యాదవ్, ఉప్పుల శంకర్, శంకర్‌గౌడ్, రవీందర్‌గౌడ్, అంబోజ లక్ష్మినారాయణ, ఎల్లయ్య, గౌడ సంఘం అద్యక్షుడు పల్లి రాములు, కులస్తులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన తహశీల్ధార్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల నూతన తహశీల్ధార్‌గా ఎన్. తిరుమల్‌రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహశీల్ధార్ గా పని చేసిన రాజయ్య సాధారణ బదిలీలో పెద్దపల్లి జిల్లాకు బదిలీ పై వెళ్ళారు. కాగా నూతన తహశీల్ధార్ కు డిప్యూటి తహశీల్ధార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి తో పాటు సిబ్బంది స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు.

# బిఆర్ఎస్ హుజురాబాద్ కా బాద్‌షా... పాడి కౌశిక్‌రెడ్డి

- కేటీఆర్ నోట జమ్మికుంట సభలో ఆనాడే హుజురాబాద్ అభ్యర్థిత్వం ఖరారు
- వేడెక్కిన రాజకీయాలతో.. రంగులు మారుతున్నాయి


హుజూరాబాద్‌లో ఆరు నూరైనా..
బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డినే.. సీఎం కేసీఆర్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో శాసనసభ సాధారణ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేల రాజకీయ పార్టీల అధినేతలు గడియ రికాం లేకుండా.. ఎత్తులు, పల్లాలు చూడకుండా, అంతుచిక్కని రీతిలో పావులు కదుపుతున్నారు. రాష్ట్రంలోని 119 శాసనసభ స్థానాలలో బిసి వర్గాల్లో బలమైన అభ్యర్థి ఈటల రాజేందర్ ఉప ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థిగా గెలుపొందడంతో బిఆర్ఎస్.. బిగ్ బాస్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హుజురాబాద్ స్థానంపై అస్త్ర, శస్త్రాలు ఉపయోగించుతూ ధీటైన దూకుడు పెంచి, పోటీ ఇచ్చే సత్తా గల అభ్యర్థిని కేసీఆర్ తనయుడు కల్వకుంట్ల తారకరామారావు నోటి గుండా జనవరి 31, 2023 రోజున జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల మైదానంలో జరిగిన భారీ బహిరంగ సభలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో ఆనాడే, రేపు రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మీ హుజురాబాద్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అని, ఆనాడు భుజం తట్టి ప్రకటించిన ఆ మాటకు కట్టుబడి కొందరు అధికార పార్టీ నేతలు నియోజకవర్గం నుండి పార్టీ టికెట్ కోసం లోలోపల చాప కింద నీరులాగా ప్రయత్నాలు చేసినప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి, హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ బాద్‌షాగా.. పాడి కౌశిక్‌రెడ్డిని సిఎం కేసీఆర్ మొదటి లిస్ట్‌లో చేర్చడం హుజురాబాద్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నేతల్లో సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. ఈ వార్త కథనాన్ని వార్త దినపత్రిక జులై 10న "హుజురాబాద్‌లో ఆరునూరైనా.. బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డినే.. సిఎం కేసీఆర్" అనే శీర్షికన ప్రచురించడం గమనార్హం. నియోజకవర్గంలో కౌశిక్‌రెడ్డి రాజకీయంగా బలోపేతం కావడానికి ఆనాడే ముఖ్యమంత్రి కేసీఆర్ మొదట ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారు. ఆ తదుపరి మరింత ముందడుగు వేసి, ప్రోటోకాల్ వరుసలో చేర్చడానికి రాజకీయ వరంగా, అధికార వరంగా, ఇటు ప్రజలతోను, అటు ప్రభుత్వ యంత్రాంగంతోను సమన్వయం చేయడానికి తన రాజకీయ శక్తిని మరింత పెంపకోవడానికి కౌశిక్‌రెడ్డిని ప్రభుత్వ విప్‌గా నియామకం చేసి, రాష్ట్ర రాజకీయాలలో సరికొత్త అధ్యాయానాన్ని తెరలేపారు. హుజురాబాద్ నియోజకవర్గంలో అక్టోబర్ 30, 2021 ఉప ఎన్నికల అనంతరం భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన ఈటల రాజేందర్‌పై పోటీలో నిల్పడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకు ంట్ల చంద్రశేఖర్‌రావు నలుగురు బిసి అభ్యర్థులపై తనదైన రీతిలో మూడు-నాలుగు సర్వే సంస్థలతో సర్వేలు చేయించగా, ఈటల రాజేందర్‌పై పోటికి సరైన అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అని, మూడు పర్యాయాలు సర్వేలో కౌశిక్‌రెడ్డికి అనుకూలంగా రావడంతో అధిష్టానం ఏదిఏమైనప్పటికి హుజురాబాద్ నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గం, బిసి, ఎస్సి సామాజిక వర్గాలు పూర్తి స్థాయిలో బలంగా ఉన్నాయి. నియోజకవర్గంలో లక్ష 50వేల కుటుంబాలకు పైగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో ఏదో ఒకటి, రెండు పథకాలలో ప్రతి కుటుంబం లబ్ది పొందినట్లు బిఆర్ఎస్ పార్టీకి భరోసా కాగా, రాష్ట్రంలో దళితబంధు పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని, దళితుల మన్ననలు చురగొనడం, ప్రభుత్వ వరంగా, నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేయడంతో నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఈ సారి గెలుపుపై అనేక కోణాలలో విజయం సాధించడానికి పావులు కదుపుతూనే ఉంది. హుజురాబాద్ స్థానాన్ని అధికార బిఆర్ఎస్ పార్టీ దక్కించుకోవడానికి ఉప ఎన్నికలలో ముందుకు సాగినట్లు ఈ సారి అపర అనుభవం ఉన్న రాజకీయాలలో తలపండిన చాణుక్యులను ఐదు మండలాల పరిధిలో 5కమిటీలను వేసి, పార్టీ ప్రచారాన్ని ప్రభుత్వ పథకాలను ఆ గ్రామాలలో జరిగిన అభివృద్ధిని ప్రజల ముందు ఆవిష్కరించే విధంగా బిఆర్ఎస్ అధిష్టానం ఇప్పటికే పావులు కదుపుతున్నారు.

**వేడెక్కుతున్న రాజకీయాలతో... రంగులు మారుతున్నాయి..** రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు తెరచాటు రాజకీయాలలో మునిగి తేలుతుండడంతో ఒక్కసారిగా నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కి.. రంగులు మారుతున్నాయి. బిఆర్ఎస్ అభ్యర్థిగా పాడి కౌశిక్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ (లేదా) ఆయన సతీమణి ఈటల జమున రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా బల్మూరి వెంకట్ పేర్లు వినిపిస్తున్నాయి. అయినప్పటికి కాంగ్రెస్ పార్టీలో పూర్తి ప్రజాస్వామ్య పూరిత స్వేచ్ఛ ఉండడంతో అభ్యర్థుల సంఖ్య పెరిగి, అటు ఎఐసిసి అధిష్టానం ఢిల్లీలో, ఇటు గాంధీభవన్‌లో, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్థానంకు నలుగురిపైగా పోటీ పడుతున్నారు. బిజెపి పార్టీలో హుజురాబాద్ స్థానానికి అభ్యర్థులు మారే ప్రసక్తే లేదు. కాగా, నిన్న మొన్నటి వరకు అధికార భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) హుజురాబాద్ టికెట్ కోసం కౌశిక్‌రెడ్డికి ఎమ్మెల్సీ, విప్ పదవులు ఉండడంతో, ఇక ఉన్నవారికి ఇవ్వకపోవచ్చు అన్న ధీమాతో అరడజన్‌కు పైగా బిఆర్ఎస్ నేతలలో ఒక మహిళ సైతం అధిష్టానంపై ఒత్తిడి తీసుకువచ్చినట్లు తెలిసింది. టికెట్టు ఆశించిన పలువురు నేతలు మళ్ళీ ఈ సారి నేనే వస్తున్న మనకే ఇస్తారు.. అంటూ ఇక్కడి కార్యకర్తలను మభ్యపెట్టారు. మరొకరిద్దరు నేతలు 20సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీకి సేవలు అందించాము.. మా సీనియార్టిని, సిన్సియార్టిని గుర్తించి అవకాశం ఇవ్వాలంటూ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలలో వారి వార్తలు చెక్కర్లు కొట్టాయి. అధిష్టానం ఒక్కసారిగా ఆనాడే ఏడు మాసాల క్రితం ఇచ్చిన మాటకు కట్టుబడి ఈటలకు ధీటైన వ్యక్తి పాడి కౌశిక్‌రెడ్డి పేరు ఖరారు చేయడంతో, టికెట్టుకు ప్రయత్నం చేసిన కొందరు నేతలు జర నారాజులో ఉండడంతో వారిని ఇతర రాజకీయ పార్టీల నేతలు క్యాచ్ చేసుకోవడానికి పావులు కదుపుతుండడంతో, మండలాలలో రంగులు మారే ప్రమాదాలు కొంతమేరకు పొంచి ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు.

## కోనసీమను,పాపికొండను మించి సిరిసిల్ల తయారయ్యింది

- టూరిస్టుశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్
- మిడ్ మానేరు జలశయంలో బోటును నడిపిన మంత్రి కేటీఆర్






**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** సిరిసిల్ల కోనసీమ,పాపికొండలను మించి తయారయ్యిందని టూరిస్టు మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో సర్వాయి పాపన్న విగ్రహం అవిష్కరణకు వచ్చిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మంత్రి కేటీఆర్ మాధ్యమానేరు జలాశయంలో బోటింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పర్యాటక శాఖ అధ్వర్యంలో ఏర్పటు చేసిన బోటింగ్ మాధ్య మనేరు జలాశయం అందాలను వీక్షించ వచ్చని అన్నారు. సిరిసిల్ల విద్య హబ్‌గా కాకుండా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడం జరుగుతుందని అన్నారు.అక్వా హబ్ ఏర్పాటు జరుగుతుందని అన్నారు.కోన సీమ ల సినిమా షుట్ నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. పాపికొండల నడుమ ప్రయాణం చేస్తున్నట్లు బోటింగ్ షీకారు ఉంటుందని అన్నారు. బోటింగ్‌లో 120 మంది ఒకే సారి ప్రయాణించేలా డబుల్ డెక్కర్‌గా ఎసి క్రూయిజ్ బోట్ 20 మంది ప్రయాణించేలా అమెరికాన్ ప్లాటూన్ డీలక్స్ బోట్, 4 గురు ప్రయాణించేలా స్పీడ్ బోట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .బోటింగ్ వీలుగా పర్యాటక శాఖ అధ్వర్యంలో 3 కోట్ల 16లక్షల రుపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పర్యాటక కేంద్రంగా సిరిసిల్ల మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్, జిల్లా కలెక్టర్ అనురాగ్‌జయంతి, జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్,జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, డిఎస్పి ఉదయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరోనా కష్టకాలంలో సంక్షేమ పథకాల అమలు

- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రత్నాకర్‌రెడ్డి,నాతర్ల శ్రీనివాస్,నక్క జీవన్,30 మంది కాంగ్రెస్ యూత్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.కరోనా కష్టకాలంలో సైతం సంక్షేమ పథకాలు అమలు చేశామని,కరోనా సమయంలో ప్రతి రేషన్ కార్డుకి 1500,ఉచిత బియ్యం అందజేసిన మహా వ్యక్తి కెసిఆర్ అని అన్నారు.తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని,రైతుబంధు,రైతుభీమా గొప్ప కార్యక్రమాలని,కుల వృత్తులు అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని,ఐటిరంగంలో కెటిఆర్ కృషితో హైదరాబాద్‌లో అభివృద్ధి జరుగుతుందని,కొత్తపాత తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా కృషి చేసి పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్‌రెడ్డి,ఆత్మ చైర్మన్ రాజిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు నత్తిరెడ్డి,చంద్రరెడ్డి,పూరిపాటి రాజిరెడ్డి,గర్వందుల గంగన్న,రాజేష్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ గూటికి చేరనున్న కౌశిక హరి ?



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంతో ప్రముఖ బిజెపి నాయకుడు కౌశిక హరి టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు సంప్రదింపులు జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ నుంచి రాజకీయ అరంగేట్రం చేసిన కౌశిక హరి ఒక దశలో రామగుండం ఎమ్మెల్యేగా ప్రజారాజ్యం పార్టీ నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యాడు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదు. ఈసారి భారతీయ జనతా పార్టీ నుంచి పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధమైన హరికి అధిష్టానం టికెట్ ఇచ్చేందుకు జాప్యం చేస్తున్నందు వల్ల అధికార పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నట్లు పలువురు విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. అధికార పార్టీ నుంచి కోరుకంటి చందర్ ఎమ్మెల్యేగా గెలిస్తే కౌశిక హరికి కూడా రాజకీయంగా సముచిత స్థానం కల్పించేందుకు ఒప్పందం కుదిరినట్లు తెలిసింది. ఈ మేరకు శుక్రవారం నాడు సాయంత్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రి గంగుల కమలాకర్, ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్‌ల ద్వారా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమక్షంలో కౌశిక హరి పార్టీ కండువా కప్పుకునేందుకు తుది సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. యువజన కార్యకర్తల్లో పట్టు కలిగి ఉన్న కౌశిక హరి చందర్‌తో జత కడితే రానున్న ఫలితాలను అంచనా వేయడానికి సులభంగానే ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఏది ఏమైనా రామగుండం నియోజక వర్గంలో కౌశిక హరి బిఆర్ఎస్ పార్టీలో చేరడం ఈ ప్రాంతంలో ప్రధాన చర్చనీయాంశం అయ్యింది.

## కలెక్టర్‌ను కలిసిన సింగరేణి డైరెక్టర్

**గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను సింగరేణి డైరెక్టర్ పా అండ్ ఫైనాన్స్ ఎన్.బలరాం (ఐఆర్ఎస్) జిల్లా కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేశారు. రామగుండం రీజియన్‌కు సంబంధించి భూ సేకరణ అనుమతులు, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ సంబంధించిన పలు విషయాలపై జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్, ఆర్జీ 3 జిఎం సుధాకర్ రావు, ఎస్టేట్స్ అధికారులు సునీత, ఐలయ్య, సర్వే అధికారి ప్రభాకర్, జైనుల్లా బుద్దీన్ తది తరులున్నారు.



# నేతన్నల కళ్ళలో వెలుగులు నిండేలా సంక్షేమ పథకాలు






**- రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్, ప్రభాతవార్త:** నేతన్నల కళ్ళలో వెలుగుల నింపి, వారి జీవితాల్లో సంతోషాలను పంచేలా అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వి కన్వేన్సన్ హాల్‌లో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత వారోత్సవాల కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కులవృత్తులపై ఆధారపడ్డ నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపేలా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన విధానంతో ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. 70 సంవత్సరాలు ఉన్న నేతన్నలు కంప్యూటర్ వేగంతో సమానంగా మగ్గాలపై చీరనేసే విధానం అద్భుత ఘట్టమని, భవిష్యత్‌లో ఇంతటి అద్భుత ప్రక్రియ ఎవరికి సాధ్యపడదని తెలిపారు. 8 శాతం మనం కడితే 16 శాతం నేరుగా ప్రభుత్వం చెల్లించే త్రిఫ్ట్ ఫండ్ పథకం(నేతన్నకు చేయుత) గురించి గ్రామగ్రామన ఉన్న నేత కార్మికులు తెలుసుకోవాలని, ఈ పథకాన్ని సెప్టెంబర్ 1 నుండి అమలు చేయనున్నామన్నారు. చేనేత కార్మికులు వస్త్రాల కొరకు వాడే రసాయనాలను తమిళనాడు నుండి తీసుకురావడంతో కేసుల పాలయ్యే స్థితి నెలకొందన్నారు. చేనేత మిత్ర పథకం తీసుకువచ్చి నేరుగా బ్యాంకు ఖాతాలో రూ.3వేలను జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుబంధు పథకం మాదిరిగా నేతన్నల జీవితాల్లో భరోసా కలిగించే విధంగా నేతన్న బందు పథకాన్ని తీసుకువచ్చి 5 లక్షల భీమా వర్తింపజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 36వేల మంది నేత కార్మికులను ఈ పథకంలో చేర్చడం జరిగిందన్నారు. పావలబడ్డి ద్వారా 12 శాతానికి 3 శాతం లబ్ధిదారులు భరిస్తే మిగిలిన 9 శాతం ప్రభుత్వమే కడుతుందన్నారు. నేత కార్మికుల ద్వారా దసరా, దీపావళి పండుగలకు పేదలకు పంచే చీరలతో ఉపాధి పెరిగిందన్నారు. చేనేత, బడుగు బలహీన వర్గాలకు చేయుత అందించేలా గొప్ప గొప్ప పథకాలను తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. కార్యక్రమంలో నేతన్నకు చేయుత పథకం ద్వారా రూ.6,82,58,952 చెక్కును, చేనేత మిత్ర పథకం ద్వారా రూ.5,30,19,650 చెక్కును, పావలావడ్డి పథకం ద్వారా రూ.2,98,39,600 చెక్కును, క్యాష్ క్రెడిట్ ద్వారా రూ.3,63,00,000 విలువ గల చెక్కులను అందజేశారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజి అవార్డు గ్రహితను సత్కరించి, ముగ్గురు నేతన్నలను ఐడి కార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ డైరెక్టర్ అలుగు వర్షిని, నగర మేయర్ వై.సునీల్‌రావు, ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, ఎల్.రమణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, అడిషనల్ డైరెక్టర్ పి.వెంకటేశం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, చేనేత జౌలి శాఖ ఆర్టిడి అశోక్‌రావు, ఏడి సంపత్, ఎంపీపీ తిప్పరి లక్ష్మయ్య, పద్మశాలి సంఘం నాయకులు మోతుకు సత్యం, వాసాల రమేష్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు రామచంద్రం, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రావణమాస పూజలు



**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని మహిమాన్విత క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామివారి ఆశీస్సులతో శ్రావణ మాస పూజలు, పండుగలను వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లను చేశారు. శ్రావణమాస మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవర్లకు అభిషేకం నిర్వహించగా, మహిళలు అమ్మవార్లకు ఒడి బియ్యం సమర్పించుకొని, వాయినాలు ఇచ్చుకున్నారు. సాయంత్రం లక్ష్మి పూజలో పాల్గొని సుహాసినులు అదిక సంఖ్యలో కుంకుమ పూజలో పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను, స్ఫూర్తిని నిరంతరం కొనసాగిద్దాం

**- బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి**




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఉత్తర తెలంగాణ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని, తక్షణమే ప్రభుత్వాలను గద్దె దించేందుకు యువత, విద్యార్థులు సర్వాయి పాపన్న స్ఫూర్తితో ముందుకు వచ్చి పోరాటం చేయాలని అన్నారు. బహుజనులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిచిందని, హామీలపై పోరాటం చేయడానికి ఎల్లప్పుడూ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సిద్ధంగా ఉంటుందని, ప్రతి ఒక్కరికి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆహ్వానం పలుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా నాయకులు పెద్దెల్లి శేఖర్, ముత్యాల విజయ్‌కుమార్, చొప్పదండి అసెంబ్లీ అభ్యర్థి, జిల్లా కార్యవర్గ సభ్యులు అతికం రాజశేఖర్ గౌడ్, ఎలగందుల ఆనంద్, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా గ్రంధాలయంలో
## సర్దార్ సార్వాయి పాపన్న జయంతి వేడుకలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** జిల్లా గ్రంధాలయంలో చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సార్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి జీవిత చరిత్ర గురించి విద్యార్థులచే ప్రసంగాలు ఇప్పించారు. మహనీయుల జీవితాలపై పోటీ పరీక్షలలో ప్రశ్నలు వస్తున్నాయని, వారి జీవిత చరిత్రలను తెలుసుకుని మననం చేసుకోవాల్సిన అవసరం విద్యార్థులకు ఉందని అన్నారు. అధికారికంగా కార్యక్రమం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుగ్గిల జయశ్రీ శ్రీనివాస్ గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి సరిత, రాజు, మల్లెంకీ శ్రీనివాస్, ఆరే రవి గౌడ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, దూలం సంపత్ గౌడ్, కరబూజ తిరుపతి గౌడ్, యెల్ల గౌడ్, వడ్లకొండ పర్శురాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### వార్త కథనానికి స్పందన
## ప్రమాదకర గొయ్యిని పూడ్చివేసిన జీపీ సిబ్బంది

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ రోడ్‌లో గల ప్రధాన రహదారిపై డ్రైనేజీ పైపు పగిలి ప్రమాదకరంగా మారిన విషయం తెలిసిందే. రోడ్డు మార్గమధ్యలో పగిలిన డ్రైనేజీ పైపు అనే శీర్షికన ప్రభాతవార్త దినపత్రికలో గురువారం రోజున వచ్చిన కథనానికి స్పందించిన పంచాయితీ కార్యదర్శి వెంకటరమణ గ్రామపంచాయితీ సిబ్బందిచే శుక్రవారం రోజున ప్రమాదకర గొయ్యిని పూడ్చి వేయించారు. తాత్కాలికంగా ప్రమాదకర గొయ్యి పూడ్చినప్పటికి, త్వరలో శాశ్వత పరిష్కారం కోసం ఈ డ్రైనేజీ పైపును తీసివేసి కొత్త పైపును అమర్చాలని చిగురుమామిడి గ్రామ ప్రజలు కోరుతున్నారు. మొత్తానికి నడి రోడ్డులో గల ప్రమాదకర గొయ్యిని పూడ్చడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



### మెడికల్ పీజీ విద్యకై వెళ్తున్న
## మెడికల్ ఆఫీసర్ ధర్మ నాయక్

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డా: ధర్మనాయక్ నీట్ 2023 పీజీ ఫలితాలలో ఇన్ సర్వీస్ కోటాలో జనరల్ మెడిసిన్ సీటు ఆదిలాబాద్ జిల్లాలోని రిమ్స్‌లో వచ్చిందని ధర్మనాయక్ తెలిపారు. గత జనవరి నెలలో ఎల్లారెడ్డి పేట నుండి చిగురుమామిడి మండలంనకు బదిలీపై వచ్చిన ధర్మనాయక్



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు 85శాతం కార్యక్రమంను మండలంలో అమలు చేయడంలో వీరి కృషి ప్రశంసనీయమని జిల్లా వైద్య శాఖ వెల్లడించించిన విషయం తెలిసిందే. అదే విధంగా 2023 సంవత్సరం ఏప్రిల్ నెలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కాయకల్ప అవార్డు రావడంలో వీరు చేసిన కృషి అభినందనీయం. ప్రస్తుతం పీజి విద్యకై జనరల్ మెడిసిన్ విభాగంలో సీటు రావడంతో వెళ్తున్నట్లు వారు తెలిపారు. వీరు వెళ్తున్న క్రమంలో మరో కొత్త మెడికల్ ఆఫీసర్ చిగురుమామిడికి రాబోతున్నట్లు సమాచారం. వీరి సేవల్ని మండల ప్రజలు మరిచిపోలేక పీజీ విద్యకై వెళ్తున్న క్రమంలో హర్షం వ్యక్తం చేసి డా: ధర్మనాయక్‌కు అభినందనలు తెలుపుతున్నారు.

### జిల్లాలో గాంధీ చిత్రాన్ని
## వీక్షించిన 8706 మంది విద్యార్థులు

**-జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్.జనార్దన్‌రావు**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థుల కోసం గాంధీ చిత్రాన్ని ప్రదర్శించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్.జనార్దన్‌రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర, సాయి కృష్ణ శ్రీనివాస్, మమత, తీరందజ్, తిరుమల థియేటర్‌లలో, హుజరాబాద్‌లో నటరాజ్, అన్నపూర్ణ, జమ్మికుంటలోని అన్నపూర్ణ, మురళి, హరిత థియేటర్లలో, చొప్పదండిలో శ్రీనివాస థియేటర్‌లో గాంధీ చిత్రాన్ని శుక్రవారం ప్రదర్శించగా 3356 మంది విద్యార్థులు వీక్షించినట్లు, జిల్లాలో ఇప్పటి వరకు 8706 మంది విద్యార్థులు గాంధీ చిత్రం వీక్షించినట్లు ఆయన తెలిపారు.



## మొగల్ చక్రవర్తులను భూస్వామ్య పెత్తందారులు ఎదిరించిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:



మొగల్ చక్రవర్తులను భూస్వామ్య పెత్తందార్ల అనిచివేతను ఎదిరించి వారికి వ్యతిరేకంగా పోరాడిన మహాయోధుడు సర్దార్ పాపన్న గౌడ్ అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట పట్టణంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని హుజురాబాద్ రోడ్డులో గల మడిపల్లి క్రాస్ కూడలిలో గల సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద 373వ జయంతి ఉత్సవాలను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి గౌడ్, కమీషనర్ బి. శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, కౌన్సిలర్లు పాల్గొని సర్ధార్ పాపన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హజరైన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, ఇతర నాయకులు మాట్లాడుతూ... ఆనాటి పాలకులు మొగల్ చక్రవర్తుల అరాచకాలను భూస్వాముల పెత్తందార్ల అనిచివేతలను ఎదిరించి దాదాపు 20 కోటలను జయించి 25 సంవత్సరాల సుపరిపాలన అందించి చివరికి గోల్కొండ కోటను జయించి పరిపాలించి పీడిత వర్గాలకు న్యాయం జరిగేలా బహుజనులకు రాజ్యాధికారి రుచి చూపించి సుపరిపాలన అందించిన గొప్ప చక్రవర్తి అని కొనియడారు. పాపన్న ఆశయ సాధనలో మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు బొంగోని వీరన్న గౌడ్, దేశిని రాధ సదానందం గౌడ్, శ్రీపతి నరేష్ గౌడ్, పొనగంటి రాము, పొనగంటి సారంగం గౌడ్, నాయకులు పూదరి రేణుక శివ గౌడ్, దాసరి రామ్మూర్తి గౌడ్, జమ్మికుంట, ఇల్లందకుంట మండల గ్రామాల ప్రజలు గౌడ కులస్థులు జమ్మికుంట పట్టణ గౌడ సంఘ బాధ్యులు పూదరి శ్రీనివాస్, పెరుమాండ్ల సుదర్శన్, సట్ల సారయ్య, నాగపూరి సాయిలు, అరెల్లి మల్లగౌడ్, నాగపురి రాజు గౌడ్, ప్రభాకర్, విజయ్ కృష్ణ, నాగపురి విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా ప్రకటించాలి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగామ జిల్లాను సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా ప్రకటించాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రంజీత్ గౌడ్ డిమాండ్ చేశారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో సర్ధార్ సర్వాయి పాపన్న 373 వ జయంతిని గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద గ్రామంలోని బహుజన కులాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంజీత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బిసి కులాల్లో ఉన్న నిరుపేదలందరికి బిసి బంధు ద్వారా లక్ష రూపాయల రుణాలు పూర్తి సబ్సిడీతో రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో బహుజనులంతా ఏకమై సర్ధార్ సర్వాయి పాపన్న ఆశయాలను వారి యొక్క అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరపల్లి గ్రామ సర్పంచ్ గిరవేన రమా రాజయ్య, వెంకటేశ్వర పల్లి సర్పంచ్ బోయిని రాజ్ కుమార్, ఎంపిటిసి సభ్యురాలు కడవెరుగు మమతా మోహన్, ఉప సర్పంచ్ గిరవేన ఓదెలు, వార్డు మెంబర్లు కో ఆప్షన్ మెంబర్లు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆరెల్లి రాయమల్లు, పింగిళి శ్రీనివాస్, గిరవేణ సతీష్ యాదవ్, గిరవేన రాజయ్య, పొన్నం చంద్రమౌళి, పల్లె రవి గౌడ్, కల్లెపల్లి జంపయ్య, కొత్తగట్టు సంపత్, ఈర్ల రమేష్, పుల్లూరి కుమార్, కడవెరుగు సంపత్, గండి యాదగిరి, గండి చంద్రమోహన్, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామ యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మడిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలను గౌడ సంఘం కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. సర్ధార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొండపాక రమేష్, నాయకులు పల్లెర్ల కొమురయ్య, బోనగారి పెద్ద రమేష్, బోనగాని మొగిళి, బోనగాని ఎల్లయ్య, ఒల్లాల సాంబయ్య, నాగపురి రాజమల్లు, కొండపాక సదానందం, బోనగాని శ్రీనివాస్, ల్యాదల్ల మల్లేష్, ఒల్లాల చిరంజీవి, మాచర్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుణ్యనదిలో అయ్యప్ప స్వామికి అష్టభిషేకం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



ముక్కోటి దేవతల ఆలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న జమ్మికుంట పట్టణంలోని అపరశబరమలైగా పిలువబడుతున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ, 37వ సారి అయ్యప్ప మాల ధరించిన సిరిమల్లె జయేందర్ గురుస్వామిల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పవిత్ర పుణ్యనది అయిన ధర్మపురి క్షేత్ర సమీపాన ఉన్న గోదావరి నదిలో మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు, అయ్యప్ప స్వామి పంచలోహ ఉత్సవ విగ్రహానికి వేద మంత్రోశ్చరణల మధ్య అష్టాభిషేకాలు నిర్వహించారు. జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్టించి 25 వసంతాలు జరుపుకోబోతున్న తరుణంలో పట్టణంలోని వెంకట్‌రెడ్డి అనే అయ్యప్ప భక్తుడు తమిళనాడు రాష్ట్రంలోని కుంభకోణం పట్టణంలో పంచలోహాలతో చేయించిన విలువైన 27కిలోల బరవు కలిగిన ఉత్సవ విగ్రహాన్ని రెండు రోజుల క్రితం తమిళనాడు నుండి తెప్పించి శుభశ్రావణమాస తొలి శుక్రవారం కావడంతో, గుడవర్తి శ్రీనివాసశర్మ, సిరిమల్లె జయేందర్ గురుస్వామి, మామిడాల మనోహర్ గురుస్వామిల ఆధ్వర్యంలో 21మంది స్వాములు గోదావరి పుణ్యనదిలో శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి విగ్రహాన్ని సర్వంగా సుందర ంగా అలంకరించి జమ్మికుంటలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఉంచడంతో మాలలు ధరించిన 150మందికి పైగా అయ్యప్ప స్వాములు పట్టణానికి చెందిన పుర ప్రముఖులు, అన్నదాతలు, అధిక సంఖ్యలో తరలివచ్చి అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మధుస్వామి, బోనగిరి రాజేందర్ స్వామి, శ్రీనివాస్ స్వామి, ప్రతాపరెడ్డి స్వామి, మురళిస్వామి, దామోదర్ స్వామి, మురికి మహేందర్ స్వామి, బొంగోని సదానందం స్వామిలతో పాటు అనేక మంది అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## బహుజన చక్రవర్తి పాపన్న గౌడ్ కు ఘన నివాళి

ఎలిగేడు, ప్రభాత వార్త:

మూడు దశాబ్దాల క్రితమే బహుజనులను చైతన్యవంతం చేసి గొల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్ ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకుని రాజ్యాధికారం కోసం పోరాడాలని గౌడ సంఘాల నాయకులు అన్నారు. సర్వాయి పాపన్న 373వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బహుజనులు ఇప్పటికైనా అగ్రవర్ణాల జెండాలు మోయకుండా బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయిపాపన్న మోకు దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎలిగేడు ఉప సర్పంచ్ వెంకటేశ్వర్ రావు, అంజలి గౌడ్, బూర్ల సత్యం, భూసారపు నర్సయ్య గౌడ్, పూదరి వెంకటేష్ గౌడ్, అడ్డగుంట రవి, బుర్ర రాజు, వెంకటేష్ గౌడ్, అమ్ముల శ్రీనివాస్ లతో పాటు గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

జమ్మికుంట, ప్రభాత వార్త:




జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపురంలో గల శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి 40 మంది వైద్యులు హజరై ఆవాస విద్యాలయంలోని విద్యార్థిని, విద్యార్థులకు అన్ని రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వైద్య నిపుణులు అందరికి పాఠశాల విద్యార్థులు ప్రత్యేక స్వాగతం పలకడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అంకం సుధాకర్, డాక్టర్ ఊడుగుల సురేష్, డాక్టర్ అనిత, డాక్టర్ సత్యం, డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, డాక్టర్ ముక్క రాము, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ రాణి, డాక్టర్ సుధాకర్ రావు, డాక్టర్ పద్మజ, డాక్టర్ రమేష్, డాక్టర్ తిరుపతయ్య, డాక్టర్ సురంజన్, డాక్టర్ లావణ్య, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ తిరుపతి, డాక్టర్ స్వర్ణ, డాక్టర్ దేవేందర్ రెడ్డి, డాక్టర్ ఆమని, డాక్టర్ ముక్క శరత్, డాక్టర్ ముక్క మౌనిక, డాక్టర్ సురేష్, డాక్టర్ మురళి, డాక్టర్ శ్రీకాంత్ రాజ్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ హరిత, డాక్టర్ వంశీ, డాక్టర్ తులసీదాస్, డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ నాగలింగం, జమ్మికుంట సివిల్ హస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ రమేష్, శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం ప్రధానాచార్యులు సుధాకర్ రావు, పాఠశాల కమిటి ప్రధాన కార్యదర్శి చిదురాల భాస్కర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతోత్సవాలు

మల్యాల, ప్రభాత వార్త:



జాగేర్ధారులు, భూస్వాముల దురాగతాల నుండి విముక్తి పొందడానికి 12వేల మంది సైనికులను సమకూర్చుకుని, బడుగు, బలహీన వర్గాలకు ప్రజల గుండెచప్పుడుగా నిలిచిన సర్ధార్ పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్యాల గీత కార్మిక సంఘం అధ్యక్షులు యాగండ్ల సుమన్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్లమ్మ గుడి నుండి మల్యాల బ్లాక్ సమీపంలోని సర్ధార్ పాపన్న గౌడ్ విగ్రహం వరకు భారీ ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాపన్న గౌడ్ విగ్రహం వద్ద స్థానిక సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, గీత కార్మిక సంఘ నాయకులు యాగండ్ల మల్లయ్య గౌడ్, ఎల్లయ్య గౌడ్, కాలికంటి రాజశేఖర్, గౌడ ఆఫీషియల్స్ జిల్లా ఉపాధ్యక్షులు యాగండ్ల చిరంజీవి, గీత కార్మిక సంఘం యువజన సంఘం అధ్యక్షులు కరబుజ సురేష్ గౌడ్, పొన్నం పరశురాం, కరబూజ శ్రీనివాస్, పొన్నం(లల్లాయే) మహేష్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, బావూ శంకర్, గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బావు లింగయ్య, బండారి వేణుగోపాల్, పొన్నం నాగరాజ్ గౌడ్, పొన్నం దేవయ్య, పొతుగంటి శంకర్ గౌడ్, పులి రవి గౌడ్, పొన్నంమర్రికింది శ్రీనివాస్, రామ్ లాల్, నరేష్ గౌడ్, లాలా నరేష్ గౌడ్, జాగిరి శ్రీనివాస్ గౌడ్, కాలికంటి శేఖర్, పొన్నం సాయి, నితిన్ పాల్గొన్నారు.




# సిఎం కెసిఆర్ పాలనకు ఆకర్షితులయ్యే చేరికలు

### - పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్

ముత్తారం, ప్రభాతవార్త.

సిఎం కెసిఆర్ అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్‌లో ఇతర పార్టీల నుంచి చేరుతున్నారని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం పారుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడం వెంకటేష్, మరికొంత మంది నాయకులు పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో మంథని రాజగృహాలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా సిఎం కెసిఆర్ అద్భుతమైన పాలన అందిస్తున్నారని, దానికి ఆకర్షితులయ్యే ఎంతో మంది పార్టీలో చేరుతున్నారని, తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్సే అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చెలుకల అశోక్



యాదవ్, ఇల్లెందుల అశోక్, సర్పంచ్‌లు మేడగోని సతీష్, మహిళా మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప, నాయకులు కూరాకుల ఓదెలు, పాపా రావు, నరేడ్ల రమేష్, పర్శ శ్రీనివాస్ తదితరులున్నారు.

# 159 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

### - డిసిఎం వ్యాన్‌లో తరలిస్తున్న అక్రమ రేషన్ బియ్యం - విజిలెన్స్ సిఐ ఆధ్వర్యంలో పట్టివేత

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

ప్రజలకు చేరాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమ దందా వ్యాపారులు ఇతర జిల్లాలకు అక్రమంగా తరలిస్తూ కోట్లు గడిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే డిసిఎం వ్యాన్‌లో హుజూరాబాద్ నుంచి మహారాష్ట్రలోని సిరివంచకు 159 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని సమాచారం అందుకున్న విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ సిఐ వరుణ్ ఆధ్వర్యంలో పక్కా సమాచారం మేరకు నిఘాతో సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి సమీపంలో రాజీవ్ రహదారిపై డిసిఎం వ్యాన్‌ను పట్టుకున్నారు. హుజురాబాద్‌కు చెందిన మహేందర్ వ్యాపారి అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. డిసిఎం వ్యాన్ చెన్నూరుకు చెందిన వ్యక్తిదిగా గుర్తించారు. దాదాపు పట్టుబడిన రేషన్ బియ్యం విలువ లక్ష అరవై వేల రూపాయలు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. డిసిఎం వ్యాన్ డ్రైవర్ ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీసులకు అప్ప గించినట్లు పేర్కొ న్నారు.




పట్టుబడిన రేషన్ బియ్యాని ఎంఎ ల్ఎస్ పాయిం ట్‌కు తరలించారు. దాడుల్లో కరీం నగర్ తహ శీల్దార్ దినేష్, పెద్దపల్లి సివిల్ సప్లై ఇన్‌స్పెక్టర్ షఫీ తదితరు లున్నారు.

## ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో గీత కార్మికుల ఆశాజ్యోతి బడుగు, బలహీన వర్గాల నాయకుడు సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలను శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గౌడ సంఘం అధ్యక్షులు కొండ లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనుల, గీత కార్మికు సంక్షేమం కోసం పని చేసిన పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బుర్ర వెంకటి గౌడ్, బొడిగే కాశీనాథం గౌడ్, కాసారపు పెద్ద రాములు, తాళ్లపల్లి కాశీనాథ్, కాసారపు ఆంజనేయులు, గౌతం, గణేష్, బుర్ర రవీందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, నేరెళ్ల సందీప్, కాసారపు లక్ష్మీరాజం, పల్లి మల్లేశం గౌడ్, పల్లి సతీష , గోపి, తిరుపతి, కొండ రాములు, గ్రామ నాయకులు మల్యాల గంగ నర్సయ్య, రాంరెడ్డి, ముస్కు మల్లారెడ్డి, గంప పవన్ తదితరులున్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలను చందుర్తి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చందుర్తిలో ర్యాలీ నిర్వహించి, సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి నాగంకుమార్ హాజరై మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ వరంగల్ జిల్లాలోని మారుమూల గ్రామంలో జన్మించినప్పటికీ అన్యాయాన్ని ఎదురిస్తూ అనేక ఉద్యమాలను చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పులి రేణుక సత్యం, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, మాజీ సర్పంచ్ గొట్టె ప్రభాకర్, ఎన్ఆర్ఐ మోతే రాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దారం చంద్రం, గౌడ సంఘం నాయకులు కత్తి తిరుపతి, కత్తి గంగాధర్, నాంపల్లి, గుగ్గిళ్ల గంగాధర్, కైరా లింగయ్య, బాలరాజ్, కత్తి జలంధర్, పులి నారాయణ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంతో పాటు, నందగిరి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. నిజాం పాలనలో ప్రజల విముక్తికై పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నంచర్ల సింగల్‌విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ తోట మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సాగర్ రావు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నందగిరి సర్పంచ్ గాజుల రాకేష్, నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, సాయిని రవి, బుర్ర రాములు గౌడ్, నేరేళ్ల గంగాధర్, గాజుల గంగమల్లేశం, రంగు శ్రీనివాస్, చంద్రమౌళి, గర్వంధ కనుకయ్య, రాజశేఖర్ గౌడ్, మధు, తదితరులు ఉన్నారు.

## కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జున్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ కమీషనర్‌గా తాటి మల్లికార్జున్ గౌడ్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన రాజశేఖర్ ఇటీవల హుస్నాబాద్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో హైదరాబాద్‌లోని సచివాలయంలో పని చేస్తున్న మల్లికార్జున్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పట్టణ అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగి, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు తమ ఇంటి పరిసరాలను చెత్తా చెదారం లేకుండా నీటి నిలువలు ఉంచకుండా చూసుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

# రైతుల పాలిట శాపంలా బీఆర్ఎస్ ప్రభుత్వం

### సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

చెరువు మరమ్మత్తులకు నిధులు కేటాయించక రైతుల పాలిట బీఆర్ఎస్ ప్రభుత్వం శాపంలా పరిణమించిందని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో మరమ్మత్తులకు నోచని పెద్దచెరువు తూంను ఆయన పరిశీలించారు. గతంలో పెద్దచెరువు ద్వారా ప్రాంత రైతులు రెండు పంటలు పడించుకునే వారని, చెరువు తూం తెగిపోయి నేడు పంటలు పండించుకునే పరిస్థితిలో లేరన్నారు. తూం వద్ద రెండు కాల్వల ద్వారా వేర్వేరుగా నీరు వస్తుండడంతో, చెరువు కింద దాదాపు 400 ఆయకట్టు ఉండి రైతులు నాల్గు ఏళ్లుగా మరమ్మత్తు పనులు చేయాలని ఇంజనీరింగ్, జిల్లా కలెక్టర్, మంత్రికి విన్నవించిన వారు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గతంలోని ప్రభుత్వాలు చెరువు, కాల్వలకు మరమ్మత్తుల కింద ప్రతీ ఏటా నిధులు కేటాయించేవారని, రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాడ్డాక నిధులు కేటాయించి మరమ్మత్తులు చేసిన పాపానపోలేదని ఆరోపించారు. ప్రతీ ఏటా ఈ ప్రాంత రైతులు తెగుతున్న తూం వద్ద రైతులే తమ స్వంత ఖర్చులతో ఇసుక సంచులు, మట్టి పోసుకుని తాత్కలిక మరమ్మత్తులు చేసుకుంటున్నారన్నారు. తమది రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే



నాయకులు చెరువులు, కాల్వల మరమ్మత్తులు చేయకపోవడం సిగ్గుచేటని ఎద్దెవచేశారు. ఇప్పటికైన ప్రాంత నాయకులకు చిత్తశుద్ది ఉంటే తక్షణం స్పందించి చెరువు మరమ్మత్తు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పనులు చేసేంతవరకు కాంగ్రెస్ పక్షాన పోరాడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, గ్రామశాఖ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, నాయకులు అంజిరెడ్డి, రాంచంద్రంగౌడ్, జీవన్‌రెడ్డిలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలను శుక్రవారం గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న వీరత్వాన్ని కొనియాడారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి విష్ణు గౌడ్, మూల విజయ్ గౌడ్, రాజమౌళి గౌడ్, దాసరి చంద్రమౌళి గౌడ్, కుమార్ గౌడ్ తదితరులున్నారు.

# చొప్పదండి వార్త

## ఘనంగా సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ 373వ జయంతి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామ పంచాయితిలో సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ 373 వజయంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా గౌడ సంఘం అద్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం అద్యక్షులు పంజాల బొందిగౌడ్, ఎంపిటిసి తోట కోటేష్ పూలమాల వేసి జయంతివేడుకలను నిర్వహిం చారు. అనంతరం స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అద్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొల్కొండ కోటను పరిపాలించిన రాజు వారి స్ఫూర్తిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం చాలా అభినందిన యమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు, గంగుల కమలాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు మల్యాల మహేందర్, వార్డు సభ్యులు ఆకుల సురేష్, సత్తు తిరుపతి, మార్కెట్ డైరెక్టర్ చొక్కాల్ల తిరుపతి, ఫ్యాక్స్ డైరెక్టర్ సత్తు నర్సయ్య, మాజీ సర్పంచ్ చొక్కల్ల కనుకయ్య, లక్ష్మారెడ్డి, గౌడ సంఘం ఉపాధ్యాక్షులు కైరి రామకృష్ణ, గౌడ సంఘం నాయకులు చంద్రయ్య, సత్యం, రాజు, మహేష్, సతీష్, నాగరాజు, శ్రీను, నాయకులు తోట రాజన్న, చొక్కల్ల స్వామి, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**- నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎల్ఒసి**

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని వేదురుగట్ట గ్రామానికి చెందిన ఎస్. మల్లారెడ్డి, తండ్రి పెద్ద లక్ష్మయ్య అనారోగ్యంతో బాదపడుతున్నరని, వైద్యానికి డబ్బులు లేకపోవడంతో చొప్పదండి ఎమ్మెల్యేను సుంకె రవిశంకర్‌ను ఆశ్రయించగా వారు మాట్లాడుతూ అండగా నేను మీకు ఉన్నానంటూ బాసటగా నిలిచి వాళ్ల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వారికి సహాయం అందించేందుకు కృషి చేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభు త్వం ద్వారా ఒక లక్ష రూపాయల ఎల్ఒసిని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇంకా ఏమైనా సహాయం కావాలన్న నన్ను సంప్రదించాలని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, చొప్పదండి శాసన



సభ్యులు సుంకె రవిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సబ్ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుల్లా అబిలాష్**

గంగాధర ప్రభాతవార్త:

సైబర్ నేరాలపై గంగాధర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుల్లా అభిలాష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరం జరగానే వెంటనే లేదా 24 గంటలలోపు స్పందించి పోలీసులను ఆశ్రయిస్తే డబ్బులు



రికవరి చేసే అవకాశం 99 శాతం ఉంటుందని అన్నా రు. సైబర్ నేరాల్లో అనుకోకుండా మీరు డబ్బులు పోగొట్టుకు న్నట్లయితే వెంటనే జాతీయ హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నెంబర్ 1930, 112, 100 పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహి స్తున్న వెబ్ పోర్టల్‌కు లేదా గంగాధర పోలీస్‌స్టె షన్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు. అలా చేస్తే పోగుట్టుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్ల ఖాతాల నుండి బదిలీ కాకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉందని అన్నారు. నేరగళ్ల ఖాతాల్లో డబ్బు ఉన్నప్పుడు వెంటనే బ్యాంకు అధికారులు అప్రమత్తం చేసి వాటిని ఫ్రిజ్ చేస్తారని తెలిపారు. మోసం జరిగిన వెంటనే 24 గంటలలోపు ఫిర్యాదు చేస్తే ఇది సాద్యపడుతుందని అన్నారు. విడుతల వారిగా వారి వారి అకౌంట్ డబ్బులు జమ అవుతాయని అన్నారు.

## జిల్లా స్థాయి టార్గెట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన సిద్దార్థ విద్యార్థులు


చొప్పదండి ప్రభాతవార్త:



ఈ నెల 16న కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి టార్గెట్ బాల్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పోటీల్లో స్థానిక చొప్పదండి సిద్దార్థ హై స్కూల్ విద్యార్థులు పాల్గొని అత్యున్నత ప్రతిభను కనబరిచారు. సిద్దార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి విద్యార్థులను అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు అనేవి శరీర పాష్టివానికి తోడ్పడడమే కాక ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తూ మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని వారు తెలిపారు. తమ పాఠశాలలోని విద్యార్థులు, విద్యతోపాటు అన్ని రంగాల్లో ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కో ఆర్డినేటర్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ పాపన్న జయంతి వేడుకలు

రామడుగు ప్రభాతవార్త:



బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ 373 వ జయంతి వేడుకలను మండలంలోని రామడుగు గోపాల్‌రావుపేట, దేశారాజ్‌పల్లి తదితర గ్రామాలలో గౌడ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయిపాపన్న చిత్రపటానికి పాలాబిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ గౌడులందరూ రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని పేర్కొ న్నారు. బహుజన రాజ్యాధికారం కోసం సర్వాయి పాపన్న చేసిన పోరాటాన్ని నేటితరం యువకులందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. తదనంతరం స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్, గోనేపల్లి రాజయ్య, అనుపురం తిరుపతి, పొన్నం సత్తయ్య, రాయమల్లు, పర్శరాములు, అనుపురం శంకర్, గోనేపల్లి లచ్చయ్య, రవీందర్, పులి ఆంజనేయులు, పొన్నం శ్రీనివాస్, బత్తిని లక్ష్మణ్, వెంకటేష్, అజయ్, అఖిల్, శ్రీనివాస్, మల్లేశం, కొండ వెంకటయ్య, సంఘం డైరెక్టర్లు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన పోరాట యోధుడు పాపన్న

చొప్పదండి ప్రభాతవార్త:



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి సందర్భంగా పట్టణంలోని గౌడ సంఘం ఆద్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ హజరై పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అద్యక్షులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్ మాట్లాడుతూ సర్వాయిపాపన్న చిన్నతనం నుండే అప్పటి పాలకులు, జాగీర్దారులు, దొరలు, భూ స్వాములు చేసే దురాగాతాలను గమనించి వారిని ఓడించి గొల్కొండ కోటపై తెలంగాణ జెండా ఎగురవేసిన మొట్టమొదటి దీరుడని తెలంగాణ చత్రపతి శివాజి సర్దార్ పాపన్న అని కొనియాడారు. మున్సిపాలిటి సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనులలో భాగంగా ఒకచోట సర్వాయిపాపన్న విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలని గౌడ కులస్తులు మున్సిపల్ చైర్‌పర్సన్‌గుర్రం నీరజను కోరగా వారు విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు చేపూరి సత్యనారాయణ, ముద్దం తిరుపతి, బొడిగే హన్మంతు, బొడిగే నందయ్య, బుర్ర మల్లికార్జున్, జాగిరి లింగయ్య, బూరుగు కుమరస్వామి, పెరుమాండ్ల వెంకటరాములు, బత్తిని ప్రశాంత్, పుదరి మధు, బొడిగె అజయ్, పుదరి లస్మయ్య, బొడిగె గంగరాజు, కోటగిరి ప్రశాంత్, బొమ్మగాని రంజిత్, చేపూరి రామస్వామి, శ్రీనివాస్, నారాయణ, సాయి, బొడిగె శేఖర్, పొడాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్రప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషి చేస్తుందని



మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి అన్నారు. ఈ మేరకు మార్కెట్ యార్డులో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు అన్ని రకాల ప్రయోజనాలను లబ్దిని చేకూర్చేందుకు కేసిఆర్‌ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని అన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, పిఎసిఎస్ చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, సభ్యులు గాండ్ల శ్రీనివాస్, బైరగోని ఆనందం, దీటి మధు, ఏనుగు స్వామి రెడ్డి, వడ్లూరి భూమయ్య, ఉస్కమల్ల మధు, చొక్కాల్ల తిరుపతి, తాళ్లపల్లి రాజమల్లయ్య, తొడుపునూరి వెంకటేశం, మార్కెట్ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## బిసి బందు లబ్దిదారుడిపై బిఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షుడి దాడి

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాగంపేటగ్రామానికి చెందిన బిసి బందు లబ్దిదారుడు రాచకొండ శేఖర్‌పై గ్రామశాఖ బిఆర్ఎస్ అద్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులతో దాడికి పాల్పడ్డారని పోలీస్‌స్టెషన్‌లో బాదితుడు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బిఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షులు తనపై పిడిగుద్దులతో దాడి చేశారని పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నారు. తను బిసి బందు చెక్కు తీసుకుని వస్తుండగా మార్గ మద్యంలో విందుకు రావాలని బలవంతపెట్టాడని విందు అనంతరం తాగిన మైకంలో నానా దుర్బాషాలాడారని పేర్కొన్నారు. అతనిపై ఎమ్మెల్యే రవిశంకర్‌కు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్‌కు మంత్రి కెటిఆర్‌కు కూడా పిర్యాదు చేస్తానని బాదితుడు పేర్కొన్నారు.



# వేములవాడ చెన్నమనేని రమేష్ వర్గంలో ఉత్కంఠ

**వేములవాడ ప్రభాతవార్త:**

వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు వర్గంలో ఉత్కంఠ నెలకొంది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న చెన్నమనేని రమేష్‌కు ఈసారి టికెట్ డౌట్‌గా ఉంది. దీంతో ఆయన వర్గం అయోమయంలో పడింది. ఇంతకి పారీట ఎవరికి టికెట్ ఇస్తుందో అనే సందిగ్ధంలో నాయకులు కార్యకర్తలు ఉన్నారు. ఇటీవల చలిమెడ లక్ష్మీనర్సింహారావు టికెట్ తనకే అంటూ నియోజక వర్గంలో ప్రచారంలో దూసుకు పోతున్నారు. వేములవాడ పట్టణంలో పార్టీ కార్యా లయాన్ని ఏర్పాటు చేశారు. చాపకింద నీరుల తన పని తాను చేసుకుపోతున్నాడు. ఇన్ని రోజులు ఇద్దరి మద్యన టికెట్ ఎవరికి వస్తుందో అనే అనుమానంతో కొందరు చలిమెడ వైపు మరికొందరు ఎమ్మెల్యే వైపు పార్టీలో కొనసాగుతూ వస్తున్నారు. ఈ మద్య టికెట్ల కేటాయింపు విషయంలో వేములవాడ బిఆర్ఎస్ నుంచి చలిమెడకు టికెట్ వస్తుందనే ఊహగానాలు ఉపందు కున్నాయి. రమేష్‌బాబుకు ఈసారి పార్టీ




టికెట్ రాదనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో రెండు రోజుల నుండి రాష్ట్ర నాయకత్వం నుండి చెన్నమనేనికి టికెట్ రావడం లేదని సోషల్ మీడియా ద్వారా కొన్ని లీకులు వస్తున్నాయి. అయితే ఎమ్మెల్యే ప్రత్యేక సలహదారుడు శుక్రవారం సంగీత నిలయంలో పార్టీ పెద్దలు, పార్టీ మండలాల అద్యక్షులు ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చెన్నమనేని రమేష్‌బాబుకు టికెట్ ఇవ్వాలని కెటిఆర్‌పై ఒత్తిడి తీసుకురావాలని ఆదేశాలు ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతుంది. అదే రోజున సిరిసిల్లలో కెటిఆర్ పర్యటన ఉన్న నేపథ్యంలో వారి ఆదేశాల ప్రకారం కెటిఆర్‌ను కలిసి టికెట్ ఇవ్వాలని కొరినట్లు సమాచారం. ఇదిలా ఉండగా చలిమేడ లక్ష్మినర్సింహరావు పార్టీకి సంబందించిన వ్యక్తులతో టికెట్ తనకే అన్నట్లుగా బహిరంగంగా చెప్పినట్లు ప్రచారం జరగుతుంది. ఇదే విషయమై శనివారం ఆయన కార్యాలయంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ నెల 21న పార్టీ అదిష్టానం వేములవాడకు సంబందించి నిర్ణయం ప్రకటించే అవకాశం ఉన్నందున అందులో చలిమెడకు టికెట్ వస్తుందని జోరుగా ప్రచారం అయితే ఉంది. ఏది ఏమైనా బిఆర్ఎస్‌లో టికెట్ ఎవరికి దక్కనుందో అతి త్వరలో విషయం తేలనుంది.

# వేములవాడ వార్త

## వెన్నుచూపని వీరుడు సర్వాయి పాపన్న

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఆది శ్రీనివాస్**



**వేములవాడ ప్రభాతవార్త:** వెన్నుచూపని వీరుడు సర్వాయి పాపన్న అని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా ఆది మాట్లాడుతూ అన్ని వర్గాలను కలుపుకుని అప్పటి నియంతృత్వం నిరంకుశ శక్తులకు వ్యతిరేకంగా పాపన్నగౌడ్ పోరాడారని గుర్తు చేశారు. పాపన్న జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న అడుగుజాడలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్‌రావుపల్లిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను తంగళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లె గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షుడు రంగు దేవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ మేరకు పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ ఆనాటి మొగ లాయిల నిరంకుశత్వాన్ని, భూస్వాముల, పెత్తందార్ల ఆగడాలను ఎదిరించి, బహుజన వర్గాలను ఏకం చేసి రాజ్యాధికారం సాధించిన మొట్ట మొదటి బహుజన విప్లవవీరుడు, బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అతని వ్యక్తిత్వాన్ని గుర్తు చేశారు. నేటితరం అంతా సర్దార్ సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకొని మళ్ళీ రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్య క్షుడు గొడిశెల మల్లయ్య, గౌడ సంఘం సభ్యులు చిలువేరి




అంజయ య్య, గొడిశెల ఎల్లయ్య, గొడిశెల పోశయ్య, రంగు ఎల్లయ్య, రంగు మల్లయ్య, రంగు బాలయ్య, గొడిశెల కిషోర్, గంభీరావుపేట నరసయ్య, తీగల భూమయ్య, తీగల అంజయ్య, బొల్గం చంద్రయ్య, బొల్గం లచ్చయ్య, బొల్గం లఖన్, పార్వతి వెంకయ్య, చిలువేరి పర్శరాములు, పాల్గొన్నారు.

## వేములవాడ కోర్టులో విడియో కాల్‌ద్వారా సాక్షం స్వీకరణ

**వేములవాడ ప్రభాతవార్త:**

వేములవాడ కోర్టులో విచారణలో ఉన్న రెండు క్రిమినల్‌కేసులలో సాక్షిగా ఉన్న డాక్టర్ వాంగ్మూలాన్ని శుక్రవారం జూమ్ వీడియో కాల్ ద్వారా కోర్టు స్వీకరించడం మొదటిసారి జరిగింది. చందుర్తి పోలీస్‌స్టెషన్‌కు సంబందించిన హత్యాయత్నం కేసు విచారణకు సంబందించిన కేసులో బాదితునికి చికిత్స, బోయినిపల్లి పోలీస్‌స్టెషన్‌కు సంబందించి వేదింపులతో అమ్మాయి ఆత్మహత్య చేసుకున్న కేసులో పోస్టుమార్టం చేసిన డాక్టర్ గా ఈ రెండు కేసుల్లో సాక్ష్యం ఇవ్వాల్సి ఉంది. అప్పుడు సిరిసిల్ల ఏరియా




ఆసుపత్రిలో డాక్టర్‌గా ఉన్న సుస్వేత ప్రస్తుతం జడ్చర్ల ఆసుపత్రికి బదిలీపై వెళ్లింది. డాక్టర్ గర్భిణీగా ఉన్నందున కోర్టుకు హాజరుకాలేని పరిస్థితిలో జడ్జీ ఎస్ రవీందర్ ఆమే యొక్క సాక్ష్యాన్ని ఆడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజిరెడ్డి, న్యాయ వాదులు రఘురామన్, నక్క దివాకర్ల సమక్షంలో జూమ్ వీడియో కాల్ ద్వారా డాక్టర్ సాక్షాన్ని స్వీకరించారు.

## బీసీ బంధు యూనిట్‌ను ప్రారంభించిన మండల ప్రజాప్రతినిధులు...



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని కస్బెకట్కూర్ గ్రామానికి చెందిన మంత్రి శ్రీకాంత్‌కు బీసీ బంద్ యూనిట్ కింద మంజూరైన తొల్ల మిషన్‌ను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడగల మానసలు ప్రారంభించి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. బీసీబంధు ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వలకొండ వేణుగోపాలరావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పూర్మాని రామలింగారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, అంకుశపూర్ ఎంపిటిసి కుంటయ్య, నాయకులు సందీప్‌రావు, విష్ణురావు, శ్రీవర్ధన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల కాలనీలో గృహ నిర్మాణాల కోసం భూమి పూజ


**వేములవాడ ప్రభాతవార్త:**

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ రాజన్న క్షేత్రంలోని నంది కమాన్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ జర్నలిస్టులకు నివేశన స్థలాలను కేటాయించింది. జర్నలిస్టులు కేటాయించిన నివేశన స్థలాల్లో శుక్రవారం పలువురు జర్నలిస్టులు తమ గృహ నిర్మాణాల పనుల ప్రారంబోత్సవ భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు లాయక్ పాషా, సీనియర్ పాత్రికేయులు బుడంగారి మహేష్, వేములవాడ ప్రెస్‌క్లబ్ ఉపాధ్యాక్షులు రేగుల రాంప్రసాద్,లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అద్యక్షులు కొలిపాక నర్సయ్య, కాంట్రాక్టర్ మద్రిపల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఫిషర్‌మెన్ కమిటీ ఎన్నిక

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఫిషర్‌మెన్ కమిటీ జిల్లా అధ్యక్షులు సిరికొండ రవీందర్, తంగళపల్లి మండల బీసీ అధ్యక్షులు కావాటి మల్లేశంలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్‌ల ఆధ్వర్యంలో మండల ఫిషర్‌మెన్ కమిటీ అధ్యక్షులుగా ఇటికల మహేందర్, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా చిలుక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ద్యారంగుల రాజును నియమించారు. ఈ కార్యక్రమంలో రైతు సెల్ జిల్లా నాయకులు ఎరెడ్డి వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు పొన్నాల పర్శరాం, ఎస్సీ సెల్ అధ్యక్షులు పురుసాని నాగరాజు, మండల నాయకులు ఆరెపల్లి బాలు, ఇటికెల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎంపిడివోను సన్మానించిన ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు...

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఎంపిడివో లచ్చాలు మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సందర్భ:గా మండల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో లచ్చాలు తనను సన్మానం చేసిన ఫీల్డ అసిస్టెంట్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం అధ్యక్షులు కొమ్మేట దేవయ్య, ప్రధాన కార్యదర్శి పసుల శేఖర్, ఎపివో రాపోల నాగరాజు, జేఈ రాజనర్సయ్య, సీవో కవిత, మధు, టీఏ సుష్మ, మనోహర్, అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు దశాబ్దాల ఉద్యమ పోరాటంలో అలుపెరుగని యోధుడు

### - రాజిరెడ్డి మృతితో మంథని ప్రాంతంలో విషాదం

### - మూగబోయిన శాస్త్రుళ్లపల్లె

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఒకటి కాదు రెండు కాదు నాలుగు దశాబ్దాలకు పైగా పీపుల్స్ వార్, మావోయిస్టు ఉద్యంలో పనిచేసి ఎన్నో సంఘటనల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు టార్గెట్‌గా మారి ప్రభుత్వాలను మూడుచెరువుల నీళ్లు తాగించిన మావోయిస్టు అగ్రనాయకుడు మల్లా రాజిరెడ్డి (74)అలియాస్ సంగ్రామ్ మీసాలన్న అనారోగ్యంతో చత్తీస్‌ఘడ్ అడవుల్లో కన్ను మూయటంతో అలుపెరుగని ఉద్యమవీరుని మరణంతో మంథని ప్రాంతంలో విషాదం నిండింది. మంథని మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామపపంచాయితీ పరిధిలోని శాస్త్రుళ్లపల్లె గ్రామానికి చెందిన మల్లా వెంకటరెడ్డి రాజమ్మ దంపతులకు తొలి సంతానంగా జన్మించిన రాజిరెడ్డి ఇంటర్ పూర్తి అయిన తరువాత 1982లో పీపుల్స్ వార్ ఉద్యమం బాట పట్టి వెళ్లిన తరువాత అనేక సంఘటనల్లో పాల్గొన్న రాజిరెడ్డి ఎక్కడ పోలీసులకు చిక్కలేదు రాజిరెడ్డి కోసం చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తెలం గాణ పోలీసులు పట్టుకోవటానికి ఎంత ప్రయత్నించినా వారికి చిక్కలేదు కాగా 2009లో కేరళలో పోలీసులకు ఒక కోవర్టు సమాచారంతో దొరికిన రాజిరెడ్డి వివిధ కేసుల్లో 2013 వరకు జైలులోఉన్నాడు. తిరిగి బయటకు వచ్చిన రాజిరెడ్డి తిరిగి మావో యిస్టుల్లో చేరి పోయి చత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల ఇంఛార్జిగా భాద్యతలు నిర్వహి స్తున్నారు. వయసు రీత్యా వివిధ అనారోగ్య సమస్యలతో భాదపడుతూ చత్తీస్‌ఘడ్ అడవుల్లో కన్నుమూసాడు.

మంథని మండలానికి చెందిన మల్లా రాజిరెడ్డి మావోయిస్టుల్లో అగ్రనాయకునిగా ఉండటంతో తరుచూ మంథని ప్రాంతంపైన చర్చజరిగేది. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలో పెద్ద సంఘటనల్లో రాజిరెడ్డి పాత్ర ఉందని పోలీసులు గతంలోనే ప్రకటించారు. రాజిరెడ్డి తలపైన కోటిరూపాయల నజరానా కూడ ప్రకటించిన విషయం తెలిసిందే. రాజిరెడ్డి మరణంతో ఆయన స్వగ్రామమైన శాస్త్రుళ్లపల్లిలో విషాదం నెలకొంది. గ్రామం అంతా నిర్మాణుష్యంగా మారిందది. గ్రామంలో ఎవరిని



చూసిన రాజిరెడ్డి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్నారు. గ్రామంలో రాజిరెడ్డి స్వంత ఇల్లు ఉండగా దానిలో రాజిరెడ్డి సోదరుడు మల్లా భూంరెడ్డి ఉంటున్నాడు. కాగా తన సోదరుడు మరణించిన విషయం సామాజిక మాద్యమాలు టీవీల ద్వార చూశామని తన అన్న రాజిరెడ్డి మృతదేహాన్ని తమకు అప్పగిస్తే తాము అంత్యక్రియలు చేసుకుంటామని దీనికి ప్రభుత్వం సహకరించాలని ఆయన వేడుకుంటున్నాడు. రాజిరెడ్డికి ఒక కూతురు స్నేహలత ఉంది ఆమె న్యాయవాద వృత్తిలో హైదరాబద్‌లో ఉంటుంది. కాగా మావోయిస్టు అగ్రనేత రాజిరెడ్డి మరణించిన విషయం తెలిసిన వెంటనే పోలీసులు అప్రమత్తమైయ్యారు. ఎక్లాస్‌పూర్, శాస్త్రుళ్లపల్లి పరిసర ప్రాంతాలపైన పోలీసులు నిఘాపెట్టారు. నాలుగు దశాబ్దాలకు పైగా మావోయిస్టు ఉద్యమంలో ఉండి భూస్వామ్య వ్యవస్థపైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటం చేసి కన్నుమూసిన మావో అగ్రనేత జ్ఞాపకాలను మంథని ప్రాంత ప్రజలు నెమరు వేసుకుంటూన్నారు.

# సర్వాయి పాపన్న వారసులుగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి

మంథని - ప్రభాతవార్త




ఆనాటి పాలకులపైన తిరుగు బాటు చేసి గోల్కొండ ఖిల్లాను పాలించిన సర్వాయి పాపన్న వారసులుగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శుక్రవారం సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత పట్టణంలోని బొక్కలవాగు వంతెన పైన ఉన్న సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు కల్లు శిస్తు చెల్లించమని పాలకులు హింసిస్తే వారిని ఎదు ర్కొన్న వీరుడు సర్వాయిపాపన్న అన్నారు. మహానీయుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకొని నడుచుకోవాలన్నారు. కొంతమంది వ్యక్తులు డబ్బుల కోసం బానిసలూ మారుతున్నారని అలాంటి వారిలో మార్పు రావాలన్నారు. గౌడ సామాజిక వర్గంలోని మహిళలు నేడు కూలీపనికి పోతున్నారంటే గత పాలకుల నిర్వాకమే కారణమన్నారు. గత పాలకులు గౌడ కులస్తులపైన అనేక కేసులు పెట్టారని వాటి నుండి బయపడటానికిక గౌడ కులస్తులు భూములు అమ్ముకున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో గౌడకులస్థులకు అనేక విధాలుగా సంక్షేమాన్ని అందిస్తున్నాడని అదేవిధంగా తాము పదవులు ఇచ్చిన వాళ్లు నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి ఆడిపోసుకుంటు తమపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారి అన్నారు. రాబోయేఎన్నికల్లో ప్రజలు గొప్పగా ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మండల పార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, రేణుకాఎల్లమ్మ దేవాయలం చైర్మన్ మాచిడి సత్యనారాయణగౌడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా సర్వాయిపాపన్న జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త

పోరాటయోధుడు సర్వాయిపాపన్న 373జయంతి వేడుకలను శుక్రవారం పట్టణంలోలి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమెమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ జయంతి వేడుకల్లో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలు ఆర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మొగల్‌సా మ్రాజ్యంలో భూస్వాముల ఆగడాలను ఆరికట్టేందుకు బహుజనులదరిని ఏకం చేసి గెరిల్లా సైన్యాన్ని తయారుచేసి రాచరికపు వ్యవస్థలపైన పోరాటం చేసిన ధీశాలి ఆని వారు కొనియాడారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు సర్వాయిపాపన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని వారు కోరారు. మాచిడి రవితేజగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమసురేశ్‌రెడ్డి, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, నాయకులు ఇనుముల సతీష్, సెగ్గెం రాజేశ్ గోటికార్ కిషన్, బండ కిషోర్‌రెడ్డి, తాటి శ్రీధర్‌గౌడ్, లింగయ్యగౌడ్, కెక్కెర్ల సందీప్‌గౌడ్, మంథని సురేష్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, దొరగోర్ల శ్రీనివాస్, ఆర్ల వెంకన్న, రాంరాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వాయిపాపన్నగౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఉన్నా మంథనిలో మాత్రం అదికారులు అధికారికంగా



నిర్వహించలేదని దీనికి బాద్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని గౌడ్ సంఘం నాయకులు మాచిడి రవితేజగౌడ్ అన్నారు. అధికారికంగా సర్వాయిపాపన్న జయంతిని నిర్వహించకపోవటం పట్ల అవమానించినట్లేనని ఆయన అన్నారు.

# సుభాష్ చంద్రబోస్ వర్ధంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల సాధన పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చెన్నమనేని రాజేశ్వర రావు సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మమత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## సంపద వనాలను పరిశీలించిన అధికారులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని సిరిపురం బ్యారేజీ వద్ద ఉన్న ఇరిగేషన్ భూముల్లో సంపద వనాల కింద నాటిన మొక్కలను శుక్రవారం గ్రామీణాభివృద్ధి స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ వై.నర్సింగరావు పరిశీలించారు. హెలిప్యాడ్ ప్రాంతంలో నాటిన వెయ్యి 28 మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ మొక్కల సరంక్షణను ఆయన అభినందించారు. ఆయన వెంట మంథని మండల అభివృద్ధి అధికారి రమేష్, ఫారెస్టు అధికారులు శ్రీనివాస్‌రావు, రమేష్, డిఆర్‌డిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరక్టర్ సత్యనారాయణ, ఎస్క్యూసి ఉపేందర్‌రావు, ప్లాంటు సూపర్‌వైజర్ మదూకర్, ఇరిగేషన్ ఇంజనీర్లు విజయ్, శ్రీకాంత్, ఏపివో సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం మండలంలో 192 మంది రైతులకు రుణ మాఫీ

ముత్తారం, ప్రభాతవార్త.



ఇటీవల సిఎం కెసిఆర్ ప్రకటించిన రైతు రుణ మాఫీలో భాగంగా ముత్తారం మండలంలోని 192 మంది రైతులకు రుణ మాఫీ జరిగిందని పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముత్తారం మండలంలో 192 మంది రైతులకు గాను 1,12,15,757 రూపాయలు నిధులు విడుదల అయ్యి రైతుల ఖాతాల్లో జమా అయ్యాయని ఆయన తెలిపారు. సిఎం కెసిఆర్ మొదటి సారిగా బాధ్యతలు చేపట్టిన తరువాత 2014 సంవత్సరంలో కూడా పంట రుణ మాఫీ ప్రకటించి అమలు చేశారని తెలిపారు. ఇప్పుడు 11.12.2018లో పంట రుణం తీసుకొని సంఘంకు నిల్వ బాకీ ఉన్న పంట రుణాలలో లక్షల వరకు మాఫీ చేయడం పట్ల రైతుల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆసువుల బాసిన అమరులు, ఉద్యమకారుల త్యాగాల వల్ల సిద్దించిన తెలంగాణ స్వరాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల జెఎసి వర్కింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండెటి అయిలయ్య యాదవ్‌లు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కోరారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న పేట భాస్కర్ అయిలయ్యలు ఈనెల 20వ తేదినా హైదరాబాద్ ఇందిరపార్క్‌లో నిర్వహించ తలపెట్టిన సదస్సు పోస్టర్లను ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సదస్సు ప్రధాన డిమాండ్లను సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఉద్యమకారులకు పెన్షన్లు ఉచిత బస్సు ట్రైన్ పాసులు, ఆర్యోగ కార్డులతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాద్యాక్షులు బత్తుల శంకర్, కరీంనగర్ పార్లమెంట్ కమిటీ కన్వీనర్ కుక్క మల్లయ్య, జగిత్యాల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ బెక్కం జనార్ధన్, ఎండి అజీ, రాజేష్, సుధీర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామాల్లో ప్రచారం చేయాలి

- కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి
- క్లస్టర్ కమిటీ సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ నాయకులు



**ముత్తారం, ప్రభాతవార్త.**

బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతీ కార్యకర్త గ్రామాల్లో ప్రచారం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల మాజీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో క్లస్టర్ కమిటీ కోసం సన్నాహక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. కర్ణాటక తరహాలో 3వేలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పారీ గెలుపే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు ఎలాంటి విబేధాలు లేకుండా సమష్టిగా కృషి చేయాలని అన్నారు. పార్టీలో ప్రతి కార్యకర్త, నాయకుడు క్రమశిక్షణతో పని చేయాలని, అలాగే కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు, ఫలితం ఉంటుందని అన్నారు. సమావేశంలో ముత్తారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లారీ ఓనర్ల పొట్ట గొడుతున్న రైస్ మిల్లర్లు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

రైస్ మిల్లర్లు బయట రాష్ట్రాల లారీలతో ట్రాన్స్‌పోర్టు నిర్వహిస్తూ స్థానిక లారీ యాజమానుల పొట్ట కొడుతున్నారని లారీ యాజమానులు గత మూడు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు. రైస్ మిల్లర్ల లారీ అసోసియేషన్ రద్దు పరిచి తమకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైస్ మిల్ అసోసియేషన్ భవనం ముందు సమ్మె కార్యక్రమాన్ని చేపట్టారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కంకణాల తిరుపతి,



కనవేన సతీష్, నాగరాజు తదితరులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రైస్ మిల్లర్లు ట్రాన్స్‌పోర్టుకు అవకాశం కల్పించి, తీరా గత 15 రోజులుగా వారి సొంత లారీలను ట్రాన్స్‌పోర్టుకు వాడుకుంటూ తమ ఉపాధిని దెబ్బ తీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫైనాన్స్‌కు తీసుకు వచ్చి లారీల కొనుక్కొని ఉపాధి పొందుతుంటే ఉన్న ఉపాధిని తీసివేయడంతో మాకు జీవనోపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని లారీ యాజమానులు తెలిపారు. రైస్ మిల్లర్ల లారీ అసోసియేషన్ రద్దు పరిచి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల తమ యొక్క ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమ్మెలో పాల్గొన్న వారిలో రవి, సురేష్, మజ్జు, వెంకటేష్, రాకేష్, సంపత్, శ్రీనివాస్, శ్యాంసుందర్ తదితరులున్నారు.

## రుణ మాఫీ ప్రకటనతో
## రైతులతో కిక్కిరిసిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్

**చందుర్తి, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల లోపు వ్యవసాయ రుణాలను మాఫీ చేయగా, మాఫీ డబ్బులను తీసుకునేందుకు చందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రైతులతో శుక్రవారం కిక్కిరిసిపోయింది. బుధవారం రాత్రి ప్రభుత్వం రైతుల రుణ మాఫీని ప్రకటించగా, అందుకు సంబంధించిన మెసేజ్‌లు సెల్ ఫోన్‌లో రావడంతో రుణ మాఫీ వివరాలను తెలుసుకు నేందుకు బ్యాంక్ వద్ద రైతులు బారులు తీరారు. 2018 డిసెంబర్ మాసంకు ముందు రుణాలు తీసుకున్న రైతులకు మాత్రమే రుణ మాఫీ వర్తించింది. కొంత మంది రైతులు నాలుగు సంవత్సరాలుగా పైబడి వ్యవసాయ రుణాలకు వడ్డీ చెల్లించకపోవడంతో వడ్డీ తడిసి మోపడ యింది. ప్రభుత్వం అందజేసిన రుణ మాఫీ



కొంత మంది రైతులకు వడ్డీకే సరిపోయిందని రైతులు తెలిపారు. లక్ష రూపాయల రుణమున్న రైతులకు రుణ మాఫీ రాకపోవడంతో నిరాశలో ఉన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ముస్తాబాద్ మండలంలోని ఆవునూర్ గ్రామంలో స్థానిక గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ముస్తాబాద్ ఎంపిపి జనగామ శరత్ రావు, జడ్పిటిసి గుండం నర్సయ్య, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, రైతు బంధు సమితి అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, స్థానిక గౌడ సంఘం అధ్యక్షులు జవ్వాజి చంద్రశేఖర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్ధి కల్యాణి భాను, ఎంపిటిసి సొల్ల లలిత, విగ్రహ దాత వెంకట స్వామి, నాయకులు సందుపట్ల అంజిరెడ్డి, జెల్ల వెంకటస్వామి, తన్నీరు బాపు రావు, బొంపల్లిసురేందర్ రావు, కాసోల్ల పద్మ, దుర్గా ప్రసాద్, దమ్మ రవీందర్, కొమ్ము బాలయ్య, మేరుగు యాదగిరి గౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ భూమి పూజ చేశారు. పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో భాగంగా విగ్రహం ఏర్పాటుకై ఈ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల పర్శ రాములు, ఎంపిటిసి మ్యాకల గణేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, ఉప సర్పంచ్ గంట మల్లేశం, నాయకులు గొల్ల పల్లి రాజా గౌడ్, మెరు పుల మల్లేశం, గొల్లపల్లి రాములు పాల్గొన్నారు.



## ధర్మపురి వార్త

## మంత్రి కేటిఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



రామగుండం కార్పొరేషన్‌కు 50 కోట్ల నిధులు కేటాయించిన రాష్ట్ర మంత్రి కెటిఆర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం సిరిసిల్లలో రాష్ట్ర మంత్రిని ఎమ్మెల్యే కలిశారు. గత మే నెలలో రామగుండం నిర్మాణ సభలో రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి పనుల కోసం 100 కోట్ల నిధులు కేటాయించాలని కోరిన క్రమంలో టియుఎఫ్ఐసిడి ద్వారా 50 కోట్లు కెటిఆర్ మంజూరు చేశారని ఎమ్మెల్యే తెలిపారు. మంత్రి కెటిఆర్‌కు రామగుండం ప్రజల పక్షాన ఎమ్మెల్యే ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి వేడుకలు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలను యైటింక్లయిన్‌కాలనీ సిఇఆర్ క్లబ్ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాచగోని దశరథం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ దళిత, బహుజనుల సంక్షేమం, రాజ్యాధికారం కోసం కృషి చేసిన మహానీయుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. రాజ్యాధికారం కోసం పోరాడిన మహానీయుడు పాపన్నను స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల రాజేందర్ గౌడ్, కోండ్ర సత్యనారాయణ గౌడ్, పంజాల సదానందం గౌడ్, మామిడి తిరుపతి, అర్కాల ప్రసాద్, బత్తిని శ్రీను గౌడ్, సత్య గౌడ్, ఇంద్రసేన గౌడ్, బుచ్చయ్య గౌడ్, అనిల్ గౌడ్, వెంకటే గౌడ్, రవీందర్ గౌడ్, బండి చంద్రశేఖర్ గౌడ్, మల్లేష్ గౌడ్ తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2 జిఎంగా ఎల్‌వి.సూర్యనారాయణ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 2 జిఎంగా ఎల్‌వి.సూర్యనారాయణను నియమిస్తూ కార్పొరేట్ కార్యాలయం నుంచి శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక్కడ విధులు నిర్వహించిన జిఎం ఎ.మనోహర్‌ను మందమర్రి ఏరియాకు బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కార్పొరేట్ జిఎం సిఎంగా విధులు నిర్వహిస్తున్న ఎల్‌వి.సూర్య నారాయణను ఆర్జీ 2 జిఎంగా బదిలీ చేశారు. ఈ మేరకు నూతన జిఎంగా ఎల్‌వి.సూర్య నారాయణ త్వరలో బాధ్యతలను స్వీకరించనున్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు





- పేద ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన మహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్న
- రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్, ప్రభాతవార్త:** బహుజనులు, అణగారిన, పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్న అని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన అలుగునూర్ బ్రిడ్జి వద్ద నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి ఉత్సవాల్లో మంత్రి పాల్గొని, సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మహనీయుల ఆశయాలను కొనసాగిస్తుందని, ఆయన పోరాట పటిమను, పౌరుషాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారమె లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఆయన చరిత్రను బాహ్య ప్రపంచానికి తెలిపే విధంగా కార్యక్రమాలు చేపడతామని పునరుద్ఘాటించారు. పాపన్న గౌడ్ ఒక గౌడకులానికే కాకుండా బీసీ సామాజిక వర్గానికి అన్ని కులాలకు సహకరించిన ధీరుడని, పెత్తందారులను ఎదురించి పేద ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి.గోపి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గౌడ్, బారాసా నగర అధ్యక్షులు చల్లా హరిశంకర్, గ్రంధాలయ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, రెడ్డవేణి మధు, కలర్ సత్తన్న, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుగ్గిల్ల శ్రీనివాస్ గౌడ్, గోప జిల్లా అధ్యక్షులు అమర్గొని నర్సయ్య గౌడ్, గోప కార్యదర్శి జక్కని మల్లేశం గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు దులం సంపత్ గౌడ్, తాల్లపల్లి హరికుమార్ గౌడ్, జక్కని వీర స్వామి గౌడ్, తాల్లపల్లి ఎల్లా గౌడ్, గణపతి గౌడ్, కార్పొరేటర్లు శారద, ఐలయ్య యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిల్లో..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఘన నివాళి అర్పించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని జ్యోతి ప్రజల్వన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, వారి ఆశయ సాధనకు పాటు పడాలని కలెక్టర్ కోరారు. జిల్లా బిసి అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి, ఓదెల జడ్పిటిసి గంటా రాములు, కాల్వ శ్రీరాంపూర్ జడ్పిటిసి తిరుపతి రెడ్డి, టిఎన్‌జీవో ప్రెసిడెంట్ బొంకూరి శంకర్, గౌడ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రజాప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులున్నారు.

## సిరిసిల్లలో..

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి,పరాక్రమానికి ప్రతీకని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం పాపన్న జయంతి సందర్భంగా సమీకృత కార్యాలయంలో పాపన్న చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పూల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని వర్గాలను కలుపుకొని అప్పటి నియంతృత్వ నిరంకుశ శక్తులకు వ్యతిరేకంగా పాపన్న గౌడ్ పోరాడారని గుర్తు చేశారు. సర్వాయి పాపన్న గౌడ్ మహనీయిలు స్ఫూర్తిగా తెలంగాణ ప్రభుత్వం బడగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖీమ్యానాయక్, భూసేకరణ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ గంగయ్య, బిసి అధికారి రాఘవేంద్ర శ్రీనివాస్, జిల్లా పౌర సరపరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కొమురయ్య, భాస్కర్, దశరథం, గౌడ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాస్ట్‌లీ పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్

మెదటి పేజి తరువాయి...

- కేసీఆర్ రైతు ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్
- సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళి

**కరీంనగర్, ప్రభాతవార్త:** బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అత్యంత ఖరీదైన పార్టీలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఎద్దేవా చేశారు. గడువు ముగియక ముందే మద్యం దరఖాస్తు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు దోచుకుంటుంటే ఎమ్మెల్యే టికెట్‌కు దరఖాస్తు చేసుకునే నేతల నుండి కాంగ్రెస్ పార్టీ డబ్బులు వసూలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలకు సమాజానికి మంచి చేయాలనుకునే పేద, మధ్యతరగతి నాయకులు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా ఈ రెండు పార్టీలు చేస్తున్నాయని మండిపడ్డారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని బండి సంజయ్‌కుమార్ శుక్రవారం కరీంనగర్‌లోని అలుగునూరు బ్రిడ్జి వద్ద ఉన్న పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండు కాస్ట్‌లీ పార్టీలే అని, దరఖాస్తుల పేరుతో ఆదాయం దండుకునే పార్టీలేనని, గడువు ముగియకపోయినా మద్యం దరఖాస్తుల పేరుతో కేసీఆర్ చేసుకునే వాళ్లు ఒక్కో దరఖాస్తుకు రూ.50వేల ఫీజు వసూలు చెల్లించాలంటూ కాంగ్రెస్ పార్టీ డబ్బులు దండుకునే విషయంలో కేసీఆర్‌తో పోటీ పడుతుందన్నారు. సమాజానికి సేవ చేయాలనుకునే పేదలు, మధ్య తరగతి వాళ్లు



ఎన్నికల్లో పోటీ చేయడానికి వీల్లేకుండా కాంగ్రెస్ చేస్తుందని, అయినా డిపాజిట్లు రాని కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకునేదెవరు అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల డిమాండ్ పేరుతో బీజేపీ నిర్వహిస్తున్న ఆందోళనలో భాగంగా అలుగునూరులో రాస్తారోకో నిర్వహిస్తున్న బీజేపీ కార్యకర్తలపై పోలీసులు వ్యవహరించిన తీరు దారుణం అన్నారు. పేదల సమస్యలను పరిష్కరించడం చేతగాని కేసీఆర్, వారి తరపున పోరాడుతున్న కార్యకర్తలపై జులుం ప్రదర్శించడం సిగ్గు చేటన్నారు. రేషన్ కార్డు లేక జనం అల్లాడుతున్నారని, ప్రభుత్వం తీరు వల్ల వారంత ఆరోగ్య శ్రీ సహా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక దూరమైయ్యారని, అలాంటి వాళ్ల ఊసురు కేసీఆర్‌కు తగలక తప్పదన్నారు.

## కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో

# పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- మోడీ సహకారంతో రూ.9 వేల కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చా
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్





**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం గత నాలుగేళ్లలో రూ.7వేల కోట్లకుపైగా నిధులు ఖర్చు చేసినట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణం కోసం ఏకంగా రూ.4వేల 624 కోట్ల 84 లక్షల నిధులు తీసుకొచ్చినట్లు వెల్లడించారు. పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులిచ్చేందుకు సిద్ధమైన బీజేపీకి పేరు వస్తుందనే అక్కసుతో కేసీఆర్ ప్రభుత్వం సహకరించడం లేదన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని 48వ డివిజన్‌లో లక్షలాది రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు, డ్రైనేజ పనులకు శంకుస్థాపన చేశారు. పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్‌రావు, డాక్టర్ పవన్‌కుమార్, అనూప్ సహా పలువురు బీజేపీ నేతలతో కలిసి డివిజన్‌లో కలియ తిరుగుతూ ప్రజలను కలుసుకుని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక నాయకులతో మమేకమయ్యారు. అనంతరం కొత్తపల్లి టౌన్‌లో రూ.9లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ సెంట్రల్ లైటింగ్ రూరల్ మండలంలోని లైట్లను ప్రారంభించారు. అక్కడి నుండి కొత్తపల్లి రూరల్ మండలం నాగుల మల్యాల గ్రామానికి వెళ్లారు. మండలంలోని 8 గ్రామాల్లో ఐమాస్ట్ లైట్స్‌ను ఏర్పాటు చేసి పనులకు భూమి పూజ చేసిన అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ.. కరీంనగర్‌లోని 48వ డివిజన్‌లో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడంతోపాటు కొత్తపల్లి టౌన్ హైమాస్ట్ లైట్లను ప్రారంభించడం, కొత్తపేట రూరల్ మండలంలోని నాగుల మల్యాలలో సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.

## బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న

- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి



**కరీంనగర్, ప్రభాతవార్త:** బహుజనుల ఆత్మగౌరవానికి తెలంగాణ పోరాట యోదుడు సర్దార్ సర్వాయి పాపన్న ప్రతీక అని, వారి జయంతి వేడుకలను జిల్లాలోని గ్రామ, మండల స్థాయిలో నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న 373 వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొని సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పేదల కోసం పోరాడిన తెలంగాణ మొట్టమొదటి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, చేసిన పోరాట స్ఫూర్తిని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. జమీందారీ వ్యవస్థపై ఆయన చేసిన పోరాటం, త్యాగాలను గుర్తు చేస్తూ ఆయన సేవలను స్మరించుకోవాలని అన్నారు. ఇంతటి గొప్ప యోధుని గురించి రాబోయే తరాలకు తెలియజేయాలని, ఈ జయంతి వేడుకలను జిల్లాలోని ప్రతి గ్రామ, మండల కేంద్రాల్లో నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ శాసనసభ్యులు కోడూరి సత్యనారాయణ గౌడ్, కరీంనగర్ ఆర్డిఓ కె.మహేశ్వర్, జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ అధికారి రాజమనోహర్, కార్పొరేటర్లు, గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.